తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | గురువారం 16 జనవరి 2025 | పేజీలు-17

## డేంజర్ మూలమలుపులు



# కూడల సంఘమలో శరణు మేళ (మహా జాతర) సమ్మేళనం



**ఈనెల 13, 14, 15 తేదీలలో అత్యంత వైభవంగా శరణు మేళ**

**విశ్వగురు బసవేశ్వరుని బోధనలతో పునీతమైన నేల**

**అనుభవమంటప స్థాపనతో అందరికీ సమన్యాయం**






# ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కార్యాచరణ

**అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ**

**సంగారెడ్డి జనవరి 15 ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా సమర్థవంతంగా కార్యాచరణను అమలు చేయాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీమతి కొండా సురేఖ కలెక్టర్లను ఆదేశించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమమే పరమావధిగా ఈ నెల 26 నుంచి అమలు చేయనున్న నూతన పథకాలను నిబద్ధతతో అమలు చేసి, ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని మంత్రి సురేఖ సూచించారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 26 జనవరి 2025 నాటికి 75 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, - మిగతా2లో



# రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం




రాజ్యాధికారమే అంతిమ లక్ష్యమని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శశికాంత్ గిర్కల అన్నారు. మహనీయుల సిద్ధాంతంను భవిష్యత్ తరాలకు ఇవ్వాలని అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జన కళ్యాణ్ దివస్ వేడుకలను జరుపుకున్నారు.

## కూడల సంఘమలో శరణు మేళ (మహా జాతర) సమ్మేళనం

సంగారెడ్డి, జనవరి 15 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

కూడల సంఘమలో శరణు మేళ ( మహా జాతర ) సమ్మేళనం ఈనెల 13, 14, 15 తేదీలలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. కూడల సంఘమలో విశ్వగురు, ధర్మ ప్రబోధకుడు బసవేశ్వరుడు ఐక్యము ( సమాధి చెందిన స్థలం ) చెందిన స్థలం కావడంతో ప్రసిద్ధికి ఎక్కింది. దాని తీపి గుర్తుగా పీఠాధిపతులు, నిర్వాహకులు ప్రతి సంవత్సరం ( పుష్య మాసం ) జనవరి నెలలో వచ్చే 13 , 14, 15 తేదీలలో అత్యంత వైభవంగా మూడు రోజులు పాటు శరణమేళను ( జాతర) (సమ్మేళనం) ఘనంగా నిర్వహిస్తారు. ఈ శరణమేళల్లో కర్ణాటక రాష్ట్రం నుండే కాకుండా తెలంగాణ, ఆంధ్ర, మహారాష్ట్ర, కేరళ , ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్ , తమిళనాడు తదితర రాష్ట్రాల నుండి లక్షలాదిగాగా భక్తులు తరలివస్తుంటారు . వారందరికీ బసవేశ్వరుని బోధనలపై అవగాహన కల్పించడం ఆయన చూపించిన మార్గాన్ని బోధించడం, ఇష్ట లింగార్చన కార్యక్రమాలు, నిత్య అన్నదాన కార్యక్రమాలు ఇక్కడి పండితులు నిర్వహిస్తుంటారు. ఎంతమంది భక్తులు వచ్చినా వారి సౌకర్యార్థం అన్ని వసతులను కల్పించడంలో నిర్వాహకులు ముఖ్య కీలకపాత్ర పోషిస్తున్నారు .

క్రీ. శ. 12వ శతాబ్దంలో మహాత్మా బసవేశ్వరుడు భక్తి ఉద్యమము పలు సామాజిక మార్పులకు నాంది పలికిందని చెప్పవచ్చు . బసవన్న ఉద్యమంలో ప్రధానంగా కులమత బేధం లేకుండా వర్ణాంతర వివాహాలు చేయడమే కాకుండా స్త్రీలకు కూడా సమాన హక్కును కల్పించడం ఆయన ఉద్యమంలో ముఖ్య భాగం.

ఆయన బోధనలు పరమత హింసకు వ్యతిరేకంగా ఉన్నాయి. కాయకమేకైలాసము అన్న నానుడితో ప్రతి మనిషి తన పనిలోనే దైవాన్ని చూడాలని బసవేశ్వరుడు ఎల్లప్పుడూ బోధించేవాడు , అలాగే అంటరాని తనానికి వ్యతిరేకించిన ప్రథమ ఉద్యమకారుడు. బసవేశ్వరుడు 12వ శతాబ్దంలోనే కొత్త మతస్థాపితాన్ని సృష్టించారు. జాతి, కుల వివక్ష లేని కొత్త సమాజం నిర్మాణం గురించి 34 మంది స్త్రీలతో కూడిన 300 మందికి పైగా శూద్రులు కలుపుకొని 12000 పైగా వచనాలు రాసి అందరికి అందుబాటులో ఉండే రకంగా ఉంచారు. అనుభవమంటప స్థాపనతో అందరికీ సమన్యాయం చేకూర్చిన మహా నాయకుడు, ధర్మ ప్రబోధకుడు.

కూడల సంగమం, త్రివేణి సంగమం కర్ణాటక రాష్ట్రంలోని బగల్ కోట జిల్లాలో ఉన్న కూడల సంఘము వద్ద మూడు నదులు మలప్రభ , ఘటప్రభ, కృష్ణానదుల సంఘం చోటులో బసవేశ్వరుడు సమాధి చెందాడు. ఈ స్థలంలో ఉన్నటువంటి సంగమేశ్వర దేవాలయం చాలా ప్రసిద్ధి చెందింది . బసవేశ్వరుడు అత్యంత భక్తి ప్రపత్తులతో చదువుని ఇక్కడే అభ్యసించి సంగమేశ్వరునికి పూజలు నిర్వహించి పునీతుడయ్యాడు. ఇక్కడే ఉన్న



అమ్మవారి దేవాలయం ఎంతో ప్రసిద్ధి చెందింది . ఇక్కడ ఆహ్లాదకరమైన వాతావరణం చూపరును ఆకట్టుకుంటుంది. జనవరి 14 సంక్రాంతి నాడు బసవేశ్వరునికి సంగమేశ్వరుడు దర్శనమిచ్చి నీవు వచ్చిన కార్యం నెరవేరిందని తెలపడంతో బసవేశ్వరుడు కూడల సంఘంలోనే దూకి ఐక్యం చెందాడు. అదే స్థలములో నది లోపల ఒక్క పెద్ద బావిలాగా ఏర్పరిచి దాదాపు వందలాది అడుగుల లోపల బసవేశ్వరుని సమాధి ఏర్పరిచి అక్కడ లింగస్థాపన చేయడం జరిగింది . ఈ సమాధిని చేరుకోవడానికి ఈ బావికి ఇరువైపులా మెట్లను ఏర్పాటు చేయడం విశేషం. నది మధ్యలో ఈ బావి ఉడడం, సమాధి ఉండడం విశేషం.

బసవేశ్వరుని ఆరాధ్య దైవమైన సంగమేశ్వరుడు ఆయనకు ప్రత్యక్షమై బోధించిన ప్రదేశమైనందున ప్రతి సంవత్సరం జనవరి 13, 14, 15 తేదీలలో ఇక్కడ శరణు మేళ నిర్వహించడం ఆన వాయితిగా వస్తుంది.

ఆయన చూపిన మార్గంలో లింగాయతులు ఇష్ట లింగార్చనలు నిర్వహిస్తూ చూపిన మార్గంలో పయనిస్తూ పునీతులు అవుతున్నారు. సంగారెడ్డి నుండి కూడల సంఘము450 కిలోమీటర్లు సంగారెడ్డి నుండి కూడల సంఘం 450 కిలోమీటర్ల దూరంలో ఉంది. సంగారెడ్డి జిల్లా నుండి సంగారెడ్డి, జోగిపేట్, సదాశివపేట, జహీరాబాద్, నారాయణఖేడ్, మునిపల్లి, కోహిర్ , ఝరాసంగం , రాయికోడ్ , వట్పల్లి , రేగోడు, చౌటుకూరు , నర్సాపూర్ , మెదక్, సిద్దిపేట , రామయంపేట్ , అందోల్ తదితర ప్రాంతాల నుండి వందలాదిగా, వేలాదిగా భక్తులు ప్రతి సంవత్సరం ఈ కూడల సంఘంలో దర్శించుకుంటారు . అక్కడ ఉన్న అమ్మవారిని దర్శించుకోవడం , సంగమేశ్వరున్ని దర్శించుకోవడం జరుగుతుంది. గత 10 రోజుల క్రితం సంగారెడ్డి వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా మాజీ అధ్యక్షులు మధు శేఖర్ ప్రసాది ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 50 మంది, వీరశైవలింగాయతులు కూడలసంఘం ను దర్శించుకున్నారు . అలాగే ఆ చుట్టుపక్కల ప్రదేశాలను, ప్రాంతాలను బాణా శంకరి దేవాలయాన్ని , వివిధ పురాతన రాజా కోటలను , పార్కులను ప్రాంతాలను వాటిలో నిర్మించిన పురాతన శివాలయాలను, అమ్మవారి దేవాలయాలను, దర్శించుకున్నారు.

# ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కార్యాచరణ

-మొదటిపేజీ తరువాయి

నూతన రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేసేందుకు నిర్ణయించింది. ఈ నేపథ్యంలో మంత్రి సురేఖ , సంగారెడ్డి,మెదక్ సిద్దిపేట జిల్లాల కలెక్టర్లు వల్లూరు క్రాంతి, రాహుల్ రాజ్, మిక్కిలినేని మను చౌదరిలతో ఢిల్లీ నుంచి గూగుల్ మీట్ ద్వారా సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుకు సంబంధించిన పథకాల అమలు విధివిధానాలు, లబ్దిదారుల ఎంపిక, క్షేత్రస్థాయిలో తీసుకుంటున్న చర్యలు తదితర అంశాల పై మంత్రి సురేఖ కలెక్టర్లతో చర్చించారు. రాజకీయ ప్రమేయం లేకుండా, మానవతా దృక్పథంతో పథకాల ప్రయోజనాలు పేద ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలని మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ దిశగా ప్రభుత్వ పరంగా సంపూర్ణ సహకారం అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. భూ భారతి పోర్టల్ లో నమోదైన పట్టాదారులు మాత్రమే రైతు భరోసా పథకం కింద అందించే ఆర్థిక సహాయానికి అర్హులని మంత్రి సురేఖ కలెక్టర్లకు స్పష్టం చేశారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా అందేలా కఠినంగా విధివిధానాలను అమలు చేయాలని నిర్దేశించారు. రియల్ భూములు, నాలా కన్వర్ట్ అయిన భూములు, లే ఔట్ భూములు, మైనింగ్ భూములు, గోదాములు, ఫంక్షన్ హాళ్ళు నిర్మించిన భూములు తదితర భూములకు ఈ పథకం వర్తించదని స్పష్టం చేశారు. జిల్లా, మండల స్థాయిలో ఈ పథకం అమలుకు నోడల్ ఆఫీసర్ల సేవల వినియోగించుకోవాలని సూచించారు. తమ భూములకు సంబంధించిన వివరాలను రైతుల నుంచి డిక్లరేషన్ తీసుకుంటే భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వుంటుందని, ఈ దిశగా ఆలోచన చేయాలని మంత్రి సురేఖ కలెక్టర్లకు సూచించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలుకు కుటుంబాన్ని యూనిట్ తీసుకుంటున్నట్లు మంత్రి కలెక్టర్లకు తెలిపారు. ఈ పథకం కింద భూమి లేని పేద వ్యవసాయ కూలి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందివ్వనున్నట్లు తెలిపారు. నిబంధనల ప్రకారం ఉపాధి హామీ కింద కనీసం 20 రోజులు పనిచేసినవారు లబ్ధిదారులుగా గుర్తించబడతారని తెలిపారు. గ్రామ సభలను నిర్వహించి మార్గదర్శకాల అనుగుణంగా లబ్ధిదారులను గుర్తించాలని సూచించారు. ఆయా జిల్లాల్లోని జాబ్ కార్డుల వివరాలను మంత్రి సురేఖ ఆరా తీశారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో భాగంగా అమలు చేస్తున్న విధివిధానాలను మంత్రి సురేఖ కలెక్టర్లతో చర్చించారు. సీఎం రేవంత్



రెడ్డిగారి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్ళ యాప్ ద్వారా గుర్తించిన వారిలో అత్యంత నిరుపేదలుగా గుర్తించిన వారికి మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. గ్రామసభలు, మున్సిపాలిటీలు, కార్పోరేషన్లలోని వార్డుల్లో అర్హుల జాబితాల రూపకల్పన పై మంత్రి సురేఖ కలెక్టర్లను ఆరా తీశారు. జనవరి 26 నాటికి లబ్దిదారుల జాబితాను వెల్లడించే విధంగా సన్నద్ధంగా వుండాలని సూచించారు. ఇందిరమ్మ కమిటీలతో సంప్రదించి లబ్దిదారులు ఎంపిక పూర్తి పారదర్శకతతో జరిగేలా కార్యాచరణను అమలు చేయాలని కలెక్టర్లను మంత్రి నిర్దేశించారు.

గతంలో అమలు చేసిన మార్గదర్శకాల మేరకే రేషన్ కార్డుల జారీ ప్రక్రియను చేపట్టాలని మంత్రి అధికారులకు సూచించారు. ఒక వ్యక్తికి ఒకే చోట రేషన్ కార్డు వుండేలా చర్యలు తీసుకోవడంతో పాటు 'వన్ రేషన్ %-% వన్ స్టేట్' గా రేషన్ కార్డులు జారీ ప్రక్రియను చేపట్టాలని సూచించారు. నిరుపేద వర్గాలకు రేషన్ కార్డుల ద్వారా అందించే ప్రయోజనాలు వారి కుటుంబాలను నిలబెడతాయని ఈ విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, అర్హత వున్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు మంజూరు కావాలని మంత్రి కలెక్టర్లకు సూచించారు.

కొత్తగా అమలు చేయనున్న పథకాలకు సంబంధించి ఎమ్మెల్యేలు హరీష్ రావు, సునీతా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి తదితర ప్రజా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సురేఖ సమాధానమిచ్చారు. పథకాలు అమలు నిరంతర ప్రక్రియని, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాల ప్రయోజనాలు దక్కుతాయని మంత్రి సురేఖ వారికి స్పష్టం చేశారు. నూతన పథకాల అమలుకు సంబంధించి మండల స్థాయిలో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి ప్రజల సందేహాలను తీర్చాలని మంత్రి కలెక్టర్లకు సూచించారు. నియోజకవర్గాల స్థాయిలో వాట్సప్ గ్రూపులు ఏర్పాటు చేసి, తనను చేర్చాలని, దీంతో పథకాల అమలు తీరును తెలుసుకోవడానికి తనకు అవకాశముంటుందని మంత్రి సురేఖ ప్రజాప్రతినిధులకు కోరారు. సర్వసన్నద్ధంగా వుండి జనవరి 26 నుంచి నూతన పథకాల అమలులో ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా అత్యుత్తమ పనితీరును కనబర్చాలని మంత్రి కలెక్టర్లకు సూచించారు. నిర్లక్ష్యం వహించినట్లు తన దృష్టికి వస్తే కఠిన చర్యలకు వెనుకాడనని మంత్రి సురేఖ హెచ్చరించారు. అతి త్వరలో మరో మీటింగ్ ద్వారా నూతన పథకాల అమలు పై కూలకషంగా చర్చిస్తామని మంత్రి సురేఖ తెలిపారు. ఈ వీడియో సమీక్ష సమావేశంలో, ఉమ్మడి మెదక్ జిల్లాకు పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ఉమ్మడి మెదక్ జిల్లా నోడల్ ఆఫీసర్ హరి చందన, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, పిడి డిఆర్డిఏ జ్యోతి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, జడ్పీ సీఈవో జానకి రెడ్డి, పిడి హౌసింగ్ చలపతిరావు రెవిన్యూ డివిజనల్ అధికారులు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చేవెళ్లలో ఘనంగా ఎల్లమ్మ బోనాలు

చేవెళ్ల జనవరి 15(ప్రజా జ్యోతి):



చేవెళ్ల పట్టణ పరిధిలోని అంబేద్కర్ నగర్ కాలనీలో ఎల్లమ్మ బోనాలు పొట్ట దయాకర్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం బోనాల ఊరేగింపు ప్రారంభమైంది. శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు యువకులు కేరింతలతో ఘనంగా బోనాల ఊరేగింపు జరిగింది. మహిళా భక్తులు బోనాలతో ఆలయానికి ఊరేగింపుగా చేరుకున్నారు. ఊరూవాడా చల్లగా ఉండాలని వర్షాలు కురిపించి ప్రజలను పశు పక్షాలను సుఖసంతోషాలతో ఉండేవిధంగా చూడు తల్లీ అంటూ ప్రార్థిస్తూ ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి, నత్తి కృష్ణా రెడ్డి, వెంకటేష్, జగన్నాథం, మాణిక్యం, యాదయ్య, శ్రీను, మల్లేష్, సత్యనారాయణ, సాయన్న, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘనంగా కనుమ వేడుకలు





చేవెళ్ల జనవరి 15(ప్రజా జ్యోతి):

సంక్రాంతి పండుగను ఊరూరా ఘనంగా నిర్వహించారు. మంగళవారం, బుధవారం సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాల్లో ఎక్కడ చూసినా సందడి నెలకొంది. మహిళలు ఉదయమే లేచి వాకిళ్లలో కళ్లాపి చల్లి రంగు రంగులు ముగ్గులు వేసి ప్రతి తెలుగు లోగిళ్లలో పండుగ శోభ సంతరించుకుంది. పండుగ సందర్భంగా గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. చేవెళ్లలోని శ్రీలక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేకపూజలు చేశారు. యువకులు గాలిపటాలు ఎగురవేస్తూ సంతోషంగా గడిపారు. గ్రామాల్లో యువజన సంఘాల ఆధ్వర్యంలో యువతకు కబడ్డీ వాలీబాల్ పోటీలు నిర్వహించారు. సంక్రాంతిని పురస్కరించుని ప్రత్యేకపూజలు చేశారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందజేయాలి





-జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
-లబ్ధిదారుల ఎంపికలో ఫిర్యాదులు రావద్దు
-నిర్మాణం పూర్తయిన ఈ ఇండ్లను వెంటనే లబ్ధిదారులకు అందేలా చర్యలు చేపట్టాలి
-తహసిల్దార్లు, ఎంపీడీవోలు, వ్యవసాయ అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్

సంగారెడ్డి, జనవరి 15, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులో మంజూరు పథకాలు అర్హులైన పేదలకు అందేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. బుధవారం సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లాలోని, తహసిల్దార్ లు, ఎంపీడీవోలు, వ్యవసాయ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ద్వేషించి కలెక్టర్ మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల మంజూరు , ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు తదితర పథకాల లబ్ధిదారుల ఎంపికలో ఈ విధమైన ఫిర్యాదులు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. సర్వేలో పెండింగ్ ఉన్న లబ్ధిదారుల వివరాలు సేకరించి తుది జాబితాను ఖరారు చేయాలని అధికారులకు సూచించారు. గతంలో నిర్మించి లబ్ధిదారులకు అందజేయని రెండు పడక గదుల ఇండ్లు వెంటనే లబ్ధిదారులకు అందజేసేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. సంపూర్తి ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రెండు పడక గదుల ఇండ్ల వద్ద అవసరమైన మౌలిక వసతుల కల్పనకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తి పరదర్శకతతో జరిగేలా గ్రామాలు వార్డులలో గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారుల వివరాలను చదివి వినిపించి లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. 2025 జనవరి 26 న రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు అందించే కార్యక్రమాలు చెపుట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల విజయవంతం కోసం రెవెన్యూ పంచాయతీరాజ్ వ్యవసాయ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. లబ్ధిదారుల ఎంపికలో ఇలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా మానవతా దృక్పథంతో పథకాల ప్రయోజనాలు పేద ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. భూభారతి పోర్టల్ లో నమోదైన పట్టాదారులు మాత్రమే రైతు భరోసా పథకం కింద అందించే ఆర్థిక సహాయానికి అర్హులని కలెక్టర్ స్పష్టం చేశారు. వ్యవసాయ యోగ్యమైన భూములకే రైతు భరోసా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు కలెక్టర్ తెలిపారు. మండల స్థాయిలో ఈ పథకం అమలుకు నోడల్ ఆఫీసర్ల సేవలు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. తమ భూములకు సంబంధించి వివరాలను రైతుల నుంచి డిక్లరేషన్ తీసుకుంటే భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఉంటుందని ఈ దిశగా ఆలోచన చేయాలని కలెక్టర్ అధికారులు సూచించారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలుకు కుటుంబాన్ని యూనిట్గా తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు ఈ పథకం కింద భూమి లేని పేద వ్యవసాయ కూలీ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేయున్నట్లు తెలిపారు నిబంధనల ప్రకారం ఉపాధి హామీ కింద కనీసం 20 రోజులు పని చేసిన వారు లబ్ధిదారులుగా గుర్తించాలని కలెక్టర్ సూచించారు. జనవరి 26 నాటికి జిల్లాలోని మున్సిపాలిటీలు అన్ని గ్రామ పంచాయతీలలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి కావాలన్నారు. అధికారులు పూర్తి పారదర్శకతతో లబ్ధిదారుల ఎంపిక జరిగేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. గతంలో అమలుకు మార్గదర్శకాల మేరకు నూతన రేషన్ కార్డులు మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు వన్ రేషన్ వన్ స్టేట్ గా రేషన్ కార్డులు జారీ ప్రక్రియలు చేపట్టాలని సూచించారు. వర్గాలకు రేషన్ కార్డుల ద్వారా అందించే ప్రయోజనాలు వారి కుటుంబాలను నిలబెడతాయని ఈ విషయంలో అత్యంత జాగ్రత్తలతో అధికారులు వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి రేషన్ కార్డు మంజూరు చేయాలన్నారు. ఈ వీడియో సమీక్ష సమావేశంలో, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, పిడి డిఆర్డిఏ జ్యోతి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, జడ్పీ సీఈవో జానకి రెడ్డి, పిడి హౌసింగ్ చలపతిరావు రెవిన్యూ డివిజనల్ అధికారులు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా ముందుండాలి

- మాజీ ఎంపీపీ కొప్పు సుకన్య భాష
- అలరించిన సందేశాత్మక సంక్రాంతి ముగ్గుల పోటీలు
- ముగ్గుల పోటీల్లో మహిళలకు బహుమతుల ప్రధానం

యాచారం, జనవరి 15 (ప్రజాజ్యోతి):




మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఆయా వీధుల్లో రంగురంగులతో అలంకరించిన ఆకర్షణీయమైన ముగ్గులు అందర్నీ ఆకట్టుకున్నాయి. సింగారంలో బుధవారం చైతన్య యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు వన్నవాడ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ నేపథ్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మాజీ ఎంపీపీ కొప్పు సుకన్య భాష పాల్గొని మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడారు. పండుగ ప్రాశస్యం, పండుగ శుభాకాంక్షలు తెలిపేలా మహిళలంతా ముగ్గుల్ని అద్భుతంగా చిత్రీకరించి ప్రదర్శించారన్నారు. పండుగలు సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షిస్తాయని కుటుంబ విలువల్ని పెంపొందిస్తాయని అన్నారు. నేటి సమాజంలో మహిళలు ఎందరో వివక్షకు, అఘాయిత్యాలకు గురవుతున్నారని ఈ క్రమంలో మహిళలంతా ఐక్యమై సంఘటితమై చైతన్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. మహిళల కోసమై ప్రభుత్వాలు మహిళా చట్టాలను బలోపేతం చేయాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా ముందుండాలన్నారు. కార్యక్రమంలో చైతన్య యూత్ క్లబ్ సీనియర్ సభ్యులు చింతపల్లి బాల్ రెడ్డి,శ్రీనివాస్ చారి, వన్నవాడ లక్ష్మారెడ్డి, ఆదిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలి







- మండల ప్రత్యేక అధికారి సంధ్యారాణి
- ఎంపీడీవో నరేందర్ రెడ్డి
- సంక్షేమ పథకాలపై అవగాహన సమావేశం

**యాచారం, జనవరి 15 (ప్రజాజ్యోతి):**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను గ్రామాల్లోని అధికారులు ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని మండల ప్రత్యేక అధికారి సంధ్యారాణి అధికారులకు సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలపై అధికారులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో మండల ప్రత్యేక అధికారి ఇతర అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో ఇందిరమ్మ ఇళు,, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో అర్హులైన వారిని ఎంపిక చేయడం కోసమై అవగాహన కల్పించారు. ఈ నెల 26 నుండి గ్రామాల్లో లబ్ధిదారుల ఎంపిక జరగనుందని అన్నారు. ప్రభుత్వ నిబంధనలను అనుసరించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఎంపికలో పారదర్శకత వహించాలన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలన్న ప్రభుత్వ ఆలోచన మేరకు అధికారులు పనిచేయాలని సూచించారు. సమావేశంలో తహసిల్దార్ అయ్యప్ప, ఎంఎఓ రఘునాథ్ రెడ్డి, ఏపీఓ లింగయ్య, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, ఎంజీఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది సీసీలు తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్పి అధినేత్రి మాయావతి జన్మదినం సందర్భంగా.. పండ్ల పంపిణీ

- రాష్ట్ర ఈసీ మెంబర్,జిల్లా ఇంచార్జ్ కుతాడి నర్సింలు
- నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు తాళ్ల జనార్దన్ గౌడ్

**కొడిపల్లి(ప్రజాజ్యోతి)**



ఉత్తర ప్రదేశ్ మాజీ సీఎం,బిఎస్పి అధినేత్రి,జాతీయ అధ్యక్షురాలు బేహెంజీ కుమారి మాయావతి జన్మదిన వేడుకలు ఆ పార్టీ శ్రేణులు బుధవారం ఘనంగా జరిపారు.మండల కేంద్రమైన కొడిపల్లిలోని 'ప్రాథమిక ఆరోగ్య కేంద్రం'లో రోగులకు మాయావతి జన్మదినం సందర్భంగా పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బిఎస్పి రాష్ట్ర ఈసీ మెంబర్,జిల్లా ఇంచార్జ్ కుతాడి నరసింహులు,నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు తాళ్ల జనార్దన్ గౌడ్ మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ నెలకొల్పిన అనాది కాలంలోనే జాతీయ స్థాయికి తీసుకెళ్లిన భారతీయ రాజకీయవేత,భారతీ'శానికి చెందిన రాజకీయ నాయకురాలు,దేశంలోనే పెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి నాలుగు సార్లు తొలి దళిత ముఖ్యమంత్రిగా పని చేశారని పేర్కొన్నారు.ఆమె ఆశయ సాధన కోసం కృషి చేస్తూ,ఈ బహుజన సమాజ్ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్తామని,గ్రామ గ్రామానా పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి నమ్మకాన్ని కలిగించే విధంగా పార్టీని బలోపేతం చేస్తామన్నారు.కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మాణెయ్య,జిల్లా కార్యదర్శి శాంత కుమార్,వెల్దుర్తి మండల నాయకులు బిక్షపతి,మానేపల్లి గ్రామ అధ్యక్షుడు కిరణ్,యాదగిరి,పద్మారావు,చంద్రయ్య,నర్సింలు,భూషణం,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

-ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి

**కౌల్దారం (ప్రజాజ్యోతి)**



కంప్యూటర్ల యుగంలో ప్రతి ఒక్కరి ఆరోగ్యాలు క్షీణిస్తున్నాయని క్రీడల వల్ల కొంత నివారించవచ్చుని నర్సాపూర్ శాసనసభ్యులు వాకిటి సునీత లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. బుధవారం నాడు మండల పరిధిలోని పైతర లో ప్రీమియర్ లీగ్ సీజన్ 2 జరుగుతున్న క్రికెట్ పోటీల ముగింపు సందర్భంగా ఎమ్మెల్యే హాజరై విజేతలైనా (విన్నర్) లోకల్ బాయ్స్ టీం, మరియు రన్నర్ సూపర్ టైగర్స్ టీంకు బహుమతులు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్తదనం వెలికి వస్తుందని ఓటమి చెందిన క్రీడాకారులు మిరుతా పడాల్సిన అవసరం లేదన్నారు. ఓటమి గెలుపుకు నాంది అని పేర్కొన్నారు. యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా క్రీడలు దోహదపడతాయని తెలిపారు. గ్రామానికి సంబంధించిన అభివృద్ధి పనులకు సిసి రోడ్ల నిర్మాణం వంటి వాటికీ సహకరిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో మొబైల్ లైబ్రరీ కోసం వందమంది మెంబర్షిప్ చేస్తే ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. మీ కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గౌరీశంకర్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్ కుమార్,నాయకులు ముత్యం గారి సంతోష్,ఎల్లుగారి శ్రీనివాస్ రెడ్డి, యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి,మాజీ సీడీసీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు విష్ణు వర్ధన్ రెడ్డి,మురళి గౌడ్, ఎల్లేష్, మరియు సోమా నర్సింములు తదితరులు పాల్గొన్నారు.

# సత్వార్ గ్రామంలో భువన్ క్రికెట్ టవర్నమెంట్




**జహీరాబాద్, జనవరి 15( ప్రజా జ్యోతి న్యూస్ )**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం సత్వార్ గ్రామంలో ఆట హోసంగా భువన్ క్రికెట్ టవర్నమెంట్ ప్రారంభించారు. భైంద్ల నర్సిములు సహకారంతో ఈ టవర్నమెన్ ప్రారంభ మైంది. ఈ టవర్నమెంట్ ఎక్స్ సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు. విన్నర్ ప్రైజ్ 25,000 వేలు విత్ కప్, రనర్ ప్రైజ్ 15,000 వేలు విత్ కాప్ ఇవ్వనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. మొదటి రోజు గోపన్ పల్లి టు సత్వార్ లు తలపడగా గోపన్ పల్లి - 9 రన్స్ తో గెలుపొందింది. ఇప్ప పల్లి టు కాశింపూర్ తలపడగా కాశింపూర్ -14 రన్స్ తో గెలుపొందింది. సత్వార్ టు గోటిగార్ పల్లి తలపడి గోటిగార్ పల్లి - 11 లతో గెలుపొందింది. గెలుపొందిన మూడు టీములకు టవర్నమెంట్ నిర్వాహకులు బహుమతు లను ప్రధానం చేశారు.

# సంక్రాంతి అంటే పతంగుల పండుగ కూడా..!



**జహీరాబాద్, జనవరి 15( ప్రజా జ్యోతి న్యూస్ )**

ఝరాసంగం మండల కేంద్రంలో గల గ్రామంలో సంక్రాంతి వస్తోందంటే వాకిట రంగవల్లులు, తెల్లవారు జామున హరిదాసులు, తెల్లవారిన తర్వాత గొబ్బియల్లో పాటలు, మధ్యాహ్నానికి పతంగులు గాల్లో ఎగురుతాయి. ఇవన్నీ పండుగ రాకను సూచించే ఉల్లాసాలు. సంక్రాంతి పండుగకు ఇంతే ఉల్లాసంగా ఉత్సవాలు ఉత్సవంగా పిల్లలందరూ కలిసిమెలిసి జరుపుకుంటారు. సంక్రాంతి పండుగకు మనదేశంలో, జహీరాబాద్ ఝరాసంగం జరిగే పతంగుల ఉత్సవం అంటే నుంచి కూడా పర్యాటకులు ఉరకలు వేస్తూ వస్తారు.ఝరాసంగం మండల కేంద్రంలో వేదికగా జరిగే ఈ వేడుకలకు జనవరి నుంచే ఏర్పాట్లు మొదలవుతాయి. జనవరి లో నాటికే పూర్తి స్థాయిలో ముస్తాబయి గ్రామంలో అందరూ కలిసిమెలిసి పతంగులు ఎగిరి వేస్తారు.

## కిక్కిరిసిన మటన్, చికెన్ షాప్ లు

**-ఉదయం నుంచే క్యూలో మాంసం ప్రియులు**




**జహీరాబాద్, జనవరి 15( ప్రజా జ్యోతి న్యూస్ )**

ఝరాసంగం మండల కేంద్రంలో సంక్రాంతి సందడి కొనసాగుతోనే ఉంది. ఇప్పటికే భోగీ, సంక్రాంతి పండుగలు ముగిశాయి. మూడవ రోజు కనుమ పండుగ అంటే నాన్ వెజ్ ప్రియులకు అత్యంత ప్రీతికరమైంది. సంకాంత్రి వేడు కల్లో భాగంగా చివరి రోజైన.. కనుమ నాడు నాన్ వెజ్ తినడం అనవాయితీగా వస్తుంది. కనుమ నాడు.. ముక్క లేనిదే ముద్దదిగదు అంటే అతిశయోక్తి కాదు. దీంతో జహీరాబాద్ న్యాల్కల్ మొగుడం పల్లి కోహీర్ ఝరాసంగం చికెన్, మటన్ సెంటర్లు ఉదయం నుంచి రద్దీగా మారాయి. చికెన్, మటన్ లతో పోటీగా అమ్ముడవు తున్నాయని తెలుస్తుంది. ఇక ప్రతి ఏటాలానే ఈ ఏడాది కూడా నాన్ వెజ్ ప్రియులు చికెన్ సెంటర్ల దగ్గర క్యూ కట్టారు. వినియోగదారుల డిమాండ్ ను చికెన్ వ్యాపారులు అమ్మకాలు జరుపుతున్నారని సమాచారం అందు తుంది. మరోవైపు చికెన్, మటన్ లతో పోటీగా అమ్ముడవుతున్నాయి. పలు ప్రాంతాల్లో ముక్క కోసం రెండు గంటలకు పైగా క్యూలైన్?లోనే నిల్చుని ఉన్నామని నాన్ వెజ్ ప్రియులు చెబుతున్నారు. ఎప్పటికంటే ఇవాళ రష్ ఎక్కువగా ఉందని నాన్ వెజ్ ప్రియులు చెబు తున్నారు.

## ఘనంగా సంక్రాంతి వేడుకలు

**-టిటిడి కళ్యాణ మండపంలో సామూహిక నోములు....**




**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి**

పెద్ద శంకరంపేట లోని టిటిడి కళ్యాణమండపంలో ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛారణల మధ్య సామూహికంగా మహిళలు పంచ కళ్యాణాలు. బృందావనం.. నోములు గాజుల బండి తదితర కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.. అత్యధిక ప్రసాదాలతో స్వామివారికి సమర్పించి ఒకరికొకరు సమర్పించుకున్నారు.. సంక్రాంతి సందర్భంగా మహిళలు గృహాల వద్ద అందమైన రంగవల్లు%బ% వేయడంతో పాటు చెరుకు గడలు కుసుమ కంకులు మొక్కజొన్న కంకులు తదితర వ్యవసాయ పంటల ను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్... ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు.. రాగం అర్చన .. చకిలం విశాల అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు....

# రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం







**-జన కళ్యాణ్ దివస్ లో బిఎస్పీ జిల్లా అధ్యక్షులు శశికాంత్ గిర్కల**

**జహీరాబాద్, జనవరి 15( ప్రజా జ్యోతి న్యూస్ )**

రాజ్యాధికారమే అంతిమ లక్ష్యమని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శశికాంత్ గిర్కల అన్నారు. మహనీయుల సిద్ధాంతంను భవిష్యత్ తరాలకు ఇవ్వాలని అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జన కళ్యాణ్ దివస్ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో పులే అంబేద్కర్ కాన్షీరాం చిత్రపటాలకు పులామల వేసి నివాళి అర్పించారు. జన కళ్యాణ్ దివస్ (బిఎస్పీ చీఫ్ బెహన్ కుమారి మాయావతి గారి జన్మదినం) సందర్భంగా కేక్ కట్ చేసి అనంతరం స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డాక్టర్ బీఆర్ అంబెడ్కర్ ఇచ్చిన ఓటు హక్కు ద్వారానే రాజ్యాధికారం సాధ్య మాన్నారు. మహనీయుల బాటలో ప్రయాణం చేసిన మాన్యశ్రీ కాన్సీరామ్ దేశంలో అతి పెద్ద రాష్ట్రమైన ఉత్తర ప్రదేశ్ లో బెహన్ మాయావతి గారిని నాలుగు పర్యాయాలు ముఖ్యమంత్రి చేయడం జరిగిందన్నారు. నేడు అదే బాటలో మాయావతి ఉన్నారని అన్నారు. నేడు దేశంలో అన్ని రాజకీయ పార్టీలు రాజ్యాంగ వ్యతిరేక పార్టీలే ఉన్నా యన్నారు. రాజ్యాంగంపై చేసే కుట్రలను మాయావతి గారు ఎప్పటికప్పుడు దేశ ప్రజలకు వివరిస్తూన్నారని అన్నారు. రాజ్యాంగ పరిరక్షకురాలుగా ఉన్నారని అన్నారు. లౌకికతని విచ్చినం చేయడం, రిజర్వేషన్ లను తొలగించడం లాంటి ప్రక్రియలను నేటిపాలకులు చేస్తూన్నారని వారి కుట్రలను పసిగట్టి దేశ ప్రజలను చైతన్యవంతం చేస్తున్నారాని అన్నారు. మాయావతి కి దేశంలోని బడుగు, బలహీన వర్గాలు, మైనారిటీలు మద్దతు ఇచ్చి ప్రధానిని చేయాలని ఈ సందర్భం గా ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, జిల్లా కార్యదర్శి వినయ్,పేస్కే కృష్ణ,పటాన్చెరు నియోజక వర్గ అధ్యక్ష్యుడు శ్రీశైలం, న్యాల్కల్ మండల అధ్యక్షులు సతీష్, నాయకులు జనార్దన్, సుధీర్, దర్శన్, ప్రశాంత్, రాములు, దేవదాస్, విజయ్, రాహుల్, శివ శంకర్, రాజు, జైపాల్, తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో సంక్రాంతి ఆనందోత్సవాలు

**జహీరాబాద్, జనవరి 15( ప్రజా జ్యోతి న్యూస్ )**



ఝరాసంగం మండల కేంద్రమైన గ్రామంలో మహిళలు ఆనందోత్సవాలతో 3 రోజులపాటు జరుపుకునే తెలుగు పండుగ సంక్రాంతి.ధనుర్మాసంలో వస్తుందని, అన్ని పండుగలు తిథి ఆధారంగా జరుపుకునే, సంక్రాంతి మాత్రం సూర్యగమనం ఆధారంగా జరుపుకుంటారు. సంక్రాంతి సూర్యుడు దక్షిణాయనం పూర్తి చేసుకొని ఉత్తరా యణంలోకి ప్రవేశించేటప్పుడు పండు గను జరుపుకుంనరు. మకర రాశిలోకి ప్రవేశించటం జరుగుతుంది. సంక్రాంతి ఉత్సవాలను నెలరోజులపాటు జరుపు కుంనారు. దక్షిణ భారతదేశం లోని తెలంగాణ ఈ పండుగను చాలా ఉత్సవంగా జరుపుకుంటారు. ఈ పండుగ 3 రోజులను భోగి, మకర సంక్రాంతి, కనుమ పేర్లతో పిలుస్తారు.

సంక్రాంతి పండుగ మూడు రోజులు

(1) మొదటి రోజు ( భోగి ) భోగి అనే పదం భుజ్ అనే సంస్కృత పదం నుండి వచ్చింది. ఆ రోజున తెల్లవారు జామున భోగి మంటలు వేస్తారు. శీతాకాలంలో పేరుకున్న చెత్తను అగ్నిలో కాల్చేవేయట మే భోగి. ఇలా చేయటం వల్ల దుర దృష్టాలు తొలగిపోతాయని నమ్మకం. సంక్రాంతిలో నెల రోజుల నుండి చేసిన గొబ్బెమ్మలను పిడకలు చేసి భోగి మంటలలో వేస్తారు. రంగు రంగుల ముగ్గులు వేయటం, పాలు పొంగించడం చేస్తారు. సాయంత్రం బొమ్మల కొలువులు పెడతారు. చిన్న పిల్లలకు రేగుపండ్లు, పూలను తల పై పోస్తారు. ఇలా చేయటాన్ని భోగిపండ్లు పోయటం అని అంటారు. ఇది రైతులకు పంటలు చేతికి వచ్చే సమయం కాబట్టి తమను భోగ భాగ్యాలతో ఎప్పటికీ ఇలాగే ఉంచమని కోరుకుంటూ ధాన్యం, పాలు కలిపి వండిన నైవేద్యంతో ఇంద్రుణ్ణి, విష్ణువుని పూజిస్తారు. (2) రెండవ రోజు ( మకర సంక్రాంతి ) క్రాంతి అనే పదానికి సంస్కృతంలో ముందుకు జరగటం అని అర్థం. సూర్యుడు మకర రాశిలోకి కదలటం వల్ల మకర సంక్రాంతి అని పిలుస్తారు. అయ్యప్ప దీక్ష చేసేవారు 40 రోజుల తరువాత అయ్యప్పను, మకర జ్యోతిని కూడా ఈ రోజే దర్శించు కుంటారు. ఈ రోజు గాలి పాటలు ఎగుర వేయటం, పందాలు కాయటం చేస్తారు. ఆడవారు ముగ్గులు వేయటం, ముగ్గుల పోటీలు జరుపుకోవటం చేస్తారు. ఈ పండుగరోజు ధాన్యం, వస్త్రాలు, నువ్వులు, దుంపలు, చెరుకు దానం చేస్తారు.

స్త్రీలు పసుపు, కుంకుమ, నువ్వుల వంటలు, వస్త్రాలు, వెన్న ఇతరులకు ఇవ్వటం ద్వారా సకల సంపదలు పొందుతారని వారి నమ్మకం. (3) మూడవ రోజు ( కనుమ ) ఇది సంక్రాంతి చివరి రోజు, నెల రోజుల సంక్రాంతి ఉత్సవాలు ఈ రోజుతో ముగుస్తాయి. ఈ రోజున పశువులను లక్ష్మి స్వరూపాలుగా భావించి, అందంగా అలంకరించి పూజిస్తారు. ఇలా చేయటం వాళ్ళ ఇంట్లో సంపదలు వృద్ధి చెందు తాయని నమ్మకం. ఎద్దుల పందాలు, కోడి పందాలు కూడా ఈ రోజున నిర్వహిస్తారు. సంక్రాంతిని సాగనంపడానికి ఈ రోజున రథం ముగ్గులు కూడా వేస్తారు. ఈ రోజుతో సంక్రాంతి ముగుస్తుంది.

# ధర్మ పరిరక్షణ కోసం ఆర్ఎస్ఎస్ నిరంతర కృషి....







-మెదక్ విభాగ్ కార్యవాహా బోలా నాగభూషణం....

.పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి

భారతీయ సంస్కృతి సంప్రదాయాలు సనాతన ధర్మ పరిరక్షణ కోసం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ నిరంతరం కృషి చేస్తుందని ఆర్ఎస్ఎస్ మెదక్ విభాగ్ కార్యవాహ బోల నాగభూషణం అన్నారు.. పెద్ద శంకరం పెట్టలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సంక్రాంతి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.. మన జీవన విధానంలో ప్రకృతికి అనుగుణంగా పండుగలు జరుపుకుంటున్నాం అన్నారు.. ప్రస్తుతం సూర్యుడు ఉత్తరాయణ కాలంలోకి రావడంతో పాటు మకర రాశిలో ప్రవేశించడం వల్ల మకర సంక్రాంతిని జరుపుకుంటున్నామని పండుగ విశిష్టతను వివరించారు.. సమరసత అనే భావనతో అందరూ కలిసి పండుగలు జరుపుకోవాలని అన్నారు.. ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా గతి విధులు పేరుతో కుటుంబ ప్రబోధన్.. సామాజిక సమరసత.. పర్యావరణం.. ధర్మజాగరణ.. గ్రామీణ వికాస్... పౌర హక్కులు ద్వారా చేస్తున్న పనులను స్వయం సేవకులు అందరికీ వివరించాలన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్.. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిని మధు.. జిల్లా పర్యావరణ ప్రముఖ రవివర్మ.. మాజీ ఎంపీటీసీ సుభాష్ గౌడ్ కందుకూరి రవీందర్.. మల్లేశం.. దస్వంత్ .. ఆర్ఎస్ఎస్.. వి హెచ్ పి బాధ్యులు జైహింద్ రెడ్డి.. సీతారామారావు.. సతీష్ గౌడ్ .. శ్రీనివాస్ . ఆనంద్ కుమార్ ..సంతోష్ కుమార్.. మధు.. శ్రీకాంత్ శైలేష్.. అధిక సంఖ్యలో యువకులు తదితరులు పాల్గొన్నారు......

# రాధాకృష్ణ రంగవల్లి ముగ్గులు, అందర్నీ ఆకర్షించే డిజైన్లు.

-లావణ్య మహాదేవరావు.

నారాయణఖేడ్:

ఆ నింగిలో రంగులు హరివిల్లు నేలకు తాకిందా అన్నట్లు వాకిట్లో రంగురంగుల ముగ్గులు .. ఆ ముగ్గులకు మరింత అందం తెచ్చే మధ్యలో గొబ్బెమ్మలు .. వేరసి సంక్రాంతి సంబరాలు. సాధారణంగా సంక్రాంతి పండుగ అనగానే గుర్తొచ్చేది ముగ్గులు. నారాయణఖేడ్ పట్టణంలో సాయిబాబా కాలోనీ కి చెందిన లావణ్య మహాదేవ్ రావ్ ఇంటి వాకిట్లో రాధాకృష్ణ రంగవల్లిక ముగ్గులు వేసి అందర్నీ ఆకర్షించాయి.సంక్రాంతి పండుగలో మూడో రోజు కనుమకు ప్రత్యేక స్థానం ఉంది. కనుమను ప్రధానంగా పశువులకు అంకితం చేస్తారు. రైతుల తోడుగా ఉంటూ ఏడాది పొడవునా శ్రమించే పశువులను ఈరోజు స్నానం చేయించి, రంగులు అద్దుకుని, పూలతో అలంకరిస్తారు. పశువులను పూజించడం ద్వారా వాటి సహాయానికి కృతజ్ఞతలు తెలియజేయడం ఆనవాయితీగా కొనసాగుతుంది. కనుమ రోజు మినప వడలు, నాటుకోడి పులుసు వంటి ప్రత్యేక వంటకాలు తప్పనిసరిగా తయారు చేస్తారు. గ్రామాల్లో ప్రతి ఇంటి పొగతో, ఈ రోజుకు సంబంధించి ఒక ప్రత్యేకత కనిపిస్తుంది. ఈ రోజు కాకులు కూడా కదలవని నానుడి ఉంది. కనుమ రోజున ప్రయాణం చేయకూడదనే ఆచారం వెనుక, ఒకరితో ఒకరు సమకాలీనంగా ఉండాలని, ఆనందంగా సమయం గడపాలనే ఉద్దేశం ఉంది. కనుమ రోజున తెలుగు వారు రథం ముగ్గు వేయడం విశేషమైన సంప్రదాయం. ఈ రథం ముగ్గుకు సంబంధించి పురాణగాథలు చాలా ఉన్నాయి. రథం ముగ్గు ద్వారా మనిషి శరీరాన్ని రథంగా, దానిని



నడిపేవారిని దైవమని భావిస్తారు. ఈ దేహమనే రథాన్ని సరైన దారిలో నడిపించమని దైవాన్ని ప్రార్థించడం ఈ ఆచారం వెనుక తాత్పర్యం. బలిచక్రవర్తి కథ ప్రకారం, అతనిని పాతాళంలోకి సాగనంపేందుకు రథం ముగ్గు వేస్తారని నమ్మకం. రథం ముగ్గు ఇంటి ముందు నుంచే ప్రారంభమై, వీధిలోని ఇళ్లను కలుపుతూ వేయడం వల్ల సమాజం మొత్తం కలిసికట్టుగా ఉండాలని సందేశం ఇస్తుంది. ఈ ఆచారం గ్రామీణ ప్రాంతాల్లో మనుగడ కొనసాగిస్తున్న సంక్రాంతి ఉత్సవానికి ప్రత్యేక ఆకర్షణ. కనుమకు సంబంధించిన ఈ సంప్రదాయాలు రైతుల జీవన విధానానికి అంకితం కాగా, పండుగ ఆనందాన్ని సమాజం మొత్తానికి పంచే ప్రయత్నం చేస్తాయి.

# నిరుపేదలకు అండగా సిఎం ఆర్ ఎఫ్

-ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

కౌల్దారం (ప్రజాజ్యోతి )

నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిది పథకం దోహద పడుతుందని నర్సాపూర్ శాసనసభ్యులు వాకిటి సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని పైతర గ్రామానికి చెందిన వినోద కు 16500/- ఆశమ్మ కు 10,500/- కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ ఐకాన్ యాబన్న గారి రవితేజ రెడ్డి,డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్, బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గౌరీశంకర్,నరేందర్ రెడ్డి, ముత్యం గారి సంతోష్,మాజీ సర్పంచ్ లు ఎల్లేష్, మురళి గౌడ్, తదితరులు ఉన్నారు.



# డేంజర్ మూలమలుపులు

-10 కిలో మీటర్లు ఎనిమిది మూల మలుపులు

-మూలమలుపుల వద్ద పెరిగిన పిచ్చి మొక్కలు

-సూచిక బోర్డులు కరువు

జహీరాబాద్, జనవరి 15( ప్రజా జ్యోతి న్యూస్ )



ఝరాసంగం ఆ రోడ్డు గుండా ప్రయాణించాలంటే... అడుగడుగునా మాలమాలుపులు, ఆపై రోడ్డు కు ఇరు వైపులా పిచ్చిమొక్కలు పెరుకపోవడంతో ఎప్పుడూ ప్రమాదం సంభవిస్తుందోనన్నా భయాందోళనకు వాహన చోదకులు గురవుతున్నారు. సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాలు అరికట్టాల్సిన సంబందిత అధికారులు పట్టించుకోక పోవడం విడ్డూరంగా ఉంది.ఈ సంఘటన మండల కేంద్రమైన ఝరాసంగం నుంచి క్రిష్టాపూర్ గ్రామం వరకు 10 కిలో మీటర్లు 8 మూల మాలుపులు దర్శనమిస్తాయి. రోడ్డు కు ఇరువైపులా పిచ్చిమొక్కలు పెరుకపోవడంతో ఎదురెదురుగా వస్తున్న వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ద్విచక్ర వాహన చోదకులు తరుచు మూల మాలుపుల వద్ద ప్రమాదాలు చోటు చేసు కుంటున్నప్పటికీ, సంబంధిత శాఖ అధికారులు సూచిక బోర్డులు నెల కొల్పడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వాహన చోదకులు వాపోతున్నారు. ఈ రోడ్డుపై ప్రతి రోజూ రద్దీ ఈ రోడ్డు గుండా ప్రతి రోజు ఝరాసంగం, రాయికోడ్ మండలాలకు చెందిన ప్రజలు వివిధ పనుల నిమిత్తం జహీరాబాద్ పట్టణంకు వెళ్తుంటారు. అంతే కాకుండా ఝరాసంగంలో శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి దర్శనం కోసం కర్ణాటక, మహారాష్ట్ర భక్తులు ఈ రోడ్డు వెంటే ప్రయాణిస్తారు. కానీ సంబంధిత అధికారులు మూల మాలుపుల వద్ద సూచీక బోర్డులు, పిచ్చిమొక్కలు తొలగించకపోవడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. దీంతో ప్రమాదానికి గురైన వారు ఆస్పత్రి పాలవుతున్నారు. ప్రాణాలు కూడా పోతున్నాయి. దీనిపై అధికారులు చొరవ తీసుకొని తగిన చర్యలు తీసుకోగలరు ప్రజలు వాపోతున్నారు.

## పెద్దమ్మ మందిరం ఆవరణలో ముగ్గుల పోటీలు



జహీరాబాద్, జనవరి 15( ప్రజా జ్యోతి న్యూస్ )

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ పరిధిలోని హమాలీ కాలనీలో మహిళ సాధికారతకు సమానత్వం కోసం బీజేపీ నాయకుడు పలింకార్ సంతోష్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వ హించారు. సంక్రాంతిని పురస్కరించుకొని బుధవారం నిర్వహించిన ముగ్గుల పోటీల్లో హమాలీ కాలనీ మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా బీజేపీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, సుధీర్ బండారి, మఠం విశ్వనాథ్ స్వామి, శ్రీనివాస్ గుప్తా, అర్చనా శారద, అంజలి బెల్కేరి, విశ్వనాథ్ యాదవ్ లు పాల్గొని గెలుపొందిన మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, హమాలీ కాలనీ వాసులు పాల్గొన్నారు.



# హెూరాహెూరీగా ఫైనల్స్



జనవరి 15( ప్రజా జ్యోతి న్యూస్ )

రేగుడు మండలంలో చదరంగం, వాలీబాల్ టోర్నీలు ప్రభుత్వాలు గ్రామీణ యువతలో ఉన్న క్రీడాశక్తిని వెలికి తీసేందుకు క్రీడలను మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని మండల యువకులు వివిధ పార్టీల నాయకులు అన్నారు. నామమాత్రంగా క్రీడలను నిర్వహించి ప్రోత్సాహకాలు అందిస్తే సరిపోదని ప్రతిభ కలిగిన క్రీడాకారులను వెలికి తీసి వారికి ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన చదరంగం పోటీలో గెలిచిన విన్నర్ అల్లాదుర్గం మండలం చేవెళ్ల గ్రామానికి చెందిన నవీన్, రన్నర్ గా బోయిని ఈశ్వర్ లకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దిగంబరావు, పిసిసి మున్నూరు కిషన్, కో ఆప్షన్ చోటిమియా,ఎంపిటిసి గొల్ల నర్సింలు బహుమతులను ప్రధానం చేశారు. మేధాశక్తిని పెంపొందించే ఆటలను స్థానికంగా నిర్వహించడం గర్వకారణం అని సంగారెడ్డి కోర్టు బెంజ్ కలర్ ఉమాకాంత్ అన్నారు అదేవిధంగా మండలంలో మండల పరిధిలోని టీ లింగంపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ కీర్తిశేషులు భగిలి హనుమప్ప స్మారక వాలీబాల్ టోర్నీహెూరాహెూరీగా సాగింది మంగళవారం ఫైనల్లో విన్నర్ గా బసవరాజ్ ముదిరాజ్ టీం గెలుపు పొందగా రన్నర్ గా రవీ టిం గెలుపొందార.

## అంబరాన్నంటి నా సంక్రాంతి సంబరాలు

మోమిన్ పెట్ జనవరి 15 (ప్రజా జ్యోతి )



కాంగ్రెస్ సీనియర్ నాయకులు పి వెంకట్ రెడ్డి తెల్లవారకముందే ఇంటి ముంగిట తలాపి చల్లడం రంగురంగుల రంగవల్లులు వేకువ జాముననే నిద్రలేచి ఆడపడుచులు చలిని కూడా పట్టించుకోకుండా ముగ్గులు వేయడం ప్రకృతి మన అందించే పంటచేలు జొన్న కుసుమ శనిగా అవిశా ఆవాలు రేగి పండ్లు చెరుకు గడలు 9 రకాల ధాన్యాలు ఆపై గొబ్బెమ్మలు పండుగను సత్కరిస్తున్నాయి తెలంగాణ ప్రాంతంలోని ప్రాముఖ్యతను సంతరించుకుని అన్ని పండుగలలో కెల్లా మూడు రోజులు ముచ్చటగా జరుపుకునే మకర సంక్రాంతి వేడుకలు మోమిన్ పెట్ మండలంలో అంగరంగ వైభోగంగా జరిగాయి చిన్న పెద్ద ఆడ మగ అనే తేడా లేకుండా గాలిపటాలు ఎగురవేస్తూ సంబరాలు అంబరాన్ని తాకాయి బుధవారం గాలిపటాలు ఎగరవేస్తూ సంబరాలను ఆస్వాదించారు మోమిన్ పెట్ మండల్ సయ్యద్ అలీపూర్ కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ అన్ని పండుగలలో ఎలా ఈ పండుగను మూడు రోజులు జరుపుకోవాలని తెలిపారు మొదటి రోజు భోగి పండుగ రెండవ రోజు మకర సంక్రాంతి మూడవరోజు కనుమ పండుగ ఆనందోత్సవాలతో కుటుంబ సభ్యుల మధ్య ప్రజలతో కలిసి మెలిసి సంతోషంగా జరుపుకోవాలని ఆనందంగా ఉందన్నారు అన్నదమ్ములు అక్క చెల్లెలు సోదరా సోదరీమణుల వద్ద ఒక దగ్గర చేరి పండుగను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.

# కుల మతాలకతీతంగా ఊరడమ్మ జాతర ఉత్సవాలు



-పాడి పంటలతోవర్ధిల్లాలని ప్రత్యేక పూజలు

-గ్రామ దేవతలకు బోనాలతో నైవేద్యాలు

తాండూర్ జనవరి 16 ప్రజా జ్యోతి :-

తాండూర్ మండలం గుంతబాస్పల్లి గ్రామంలో కుల మతాలకు అతీతంగా ఊరడమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా జరిగాయి. గత రెండు రోజులుగా సాగిన గ్రామ దేవతల జాతర ఉత్సవాలు బుధవారం రోజు ముగిశాయని గ్రామ మాజీ సర్పంచ్ తో పాటు గ్రామ పెద్దలు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో తరాలుగా గ్రామ దేవతల జాతర ఉత్సవాలు జరుగున్న నేటికీ కూడ అదే ఆదరణతో ముందుకు సాగుతున్నాయని చెప్పారు. ఆనవాయితీగా వస్తున్న గ్రామదేవతల పండగలు మా గ్రామంలోని అన్ని మతాలకు చెందిన ప్రజలు ఐక్యమత్యంతో జరుపుకుంటామని పేర్కొన్నారు. అనంతరం పలువురు గ్రామ పెద్దల సమక్షంలో అతిథిలను శాలువాతో ఘనంగా సన్మానించారు. జాతర ముగింపు రోజున ఎంతోమంది మహిళలు బోనాలతో బయలుదేరి ఊరడమ్మ దేవతకి నైవేద్యాలు సమర్పించి మొక్కలు తీర్చుకున్నారని చెప్పారు. గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాటు పాడిపంటలతో వర్ధిల్లేలా చూడాలని అమ్మవారిని వేడుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఏర్పుల జగదీష్,పెద్దలు సయ్యద్ గౌస్ పటేల్,సయ్యద్ అజ్గర్ పటేల్, మహబూబ్ అలీ,దస్తయ గౌడ్,చిన్న కశప్ప గ్రామ ప్రజలు, పలువురు గ్రామ పెద్దలు ప్రజా ప్రతినిధులు మహిళలు పాల్గొన్నారు



# ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి ప్రైజ్ మనీ అందజేసిన



-ఆవులం నర్సింలు రాఘవేందర్

బషీరాబాద్ జనవరి 15ప్రజా జ్యోతి

సంక్రాంతి పండగ సందర్భంగా వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం కాశీంపూర్ గ్రామంలో మంగళవారం రోజు ఆవులం నర్సింలు, రాఘవేందర్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం ముందు కాశీంపూర్ గ్రామ ప్రజల ఆడపడుచులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు ఈ ముగ్గుల పోటీలో సుమారుగా 15 మంది నువ్వా నేనా అన్నట్టు కలర్ఫుల్ రంగులతో ముగ్గులు వేయడం జరిగింది, వీటిలో ఫస్ట్ సెకండ్, థర్డ్ ,ముగ్గులను ఎంపిక చేయడం జరిగింది, ఫస్ట్ ప్రైజ్ బీరమ్మ వెయ్యి రూపాయలు, సెకండ్ ప్రైజ్ ఆఫ్రిన్ బేగం ఐదు వందలు రూపాయలు, థర్డ్ ప్రైజ్ ఏ యశోద రెండు వందల యాభై రూపాయలు ఆవులం నర్సింలు, రాఘవేందర్, చేతుల మీద వారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంలో నర్సింలు, రాఘవేందర్, మాట్లాడుతూ ముందుగా ఈ ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళల అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ గ్రామంలో ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నా అన్నారు. ఈ ముగ్గుల పోటీలో ప్రైజ్ మనీ ముఖ్యం కాదని ఎవరెవరి టాలెంట్ ఏ విధంగా ఉంటుందో తెలియదు కాబట్టి ఇలాంటి కార్యక్రమాలలోని వారి నైపుణ్యం బయటకు తెలుస్తుంది కాబట్టి ముందు ముందుగా ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేసుకుందామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్ డ్వాక్రా మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సంక్రాంతి సంబరాలు

యాలాల్ జనవరి 14 ప్రజా జ్యోతి

మహిళలకు ముగ్గుల పోటీ వికారాబాద్ జిల్లా యాలాల మండలం జంటుపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించారు యాలల మాజీ ఎంపీపీ సుమిత్ర దేవి జ్ఞాపకార్థం జుంటుపల్లి రామస్వామి దేవస్థానం చైర్మన్ శ్యాంసుందర్రావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఇందులో ముగ్గుల పాల్గొన్న వారికి మూడు బహుమతులను ప్రకటించారు జూనియర్ సబ్ జూనియర్ మహిళల విభాగంగా విరోధించి నిర్వహించారు జూనియర్లకు మొదటి బహుమతిగా 3200 రూపాయలు రెండో బహుమతిగా 2000 రూపాయలు మూడో బహుమతిగా 1500 బాలికల విభాగంలో మొదటి బహుమతి 1600 రెండో బహుమతి 1100 మూడో బహుమతి 600 రూపాయలను ప్రకటించారు ఈ విధంగా గత మూడు నాలుగు సంవత్సరాలు నుండి ఆనవైద్య ఈ గ్రామంలో ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామస్తులు మహిళలు జంటపల్లి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు






# సీసీ రోడ్డు వేసిన మూడు గంటల వ్యవధిలోనే సీసీ రోడ్డుపై పగుళ్లు.



- అధికార ఆడదండలతో నాసిరకంగా సీసీ రోడ్ల పనులు.
- నిద్రమత్తులో అధికార యంత్రాంగం.
- సీసీ రోడ్ల పురోగతిపై ఏఈ పర్యవేక్షణ అయోమయం.
- నాసిరకంగా రోడ్లు వేస్తున్న కాంట్రాక్టర్లు.
- బిల్లులు నిలిపివేయాలని కోరుతున్న గ్రామ ప్రజలు.

ధారూర్ జనవరి 15(ప్రజా జ్యోతి)

గ్రామంలో సీసీ రోడ్డు వేసిన మూడు గంటల వ్యవధిలోని సిసి రోడ్డుపై పగుళ్ల రావడం అందర్నీ ఆశ్చర్యపరుస్తుంది.అధికారుల అండదండలతో రాజుల పైసా రాళ్లపాలు అనే విధంగా కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల నిధులు వృధా అయిపోతున్నాయి.ప్రభుత్వం మాది అధికారులు మా వాళ్లు అనే విధంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్లపై అధికారులు చర్యలు తీసుకోవాలనుకుంటే జంకుతున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు.నాసిరకంగా రోడ్లు వేస్తున్న కాంట్రాక్టర్లు ఇష్ట రాజ్యాంగ నాణ్యతలేని ఇసుక వాడుతూ నాసిరకంగా రోడ్లు వేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.ప్రజలు అడిగితే మా ఇష్టం మేము ఇష్టం వచ్చినట్లు వేస్తామని కాంట్రాక్టర్లు అంటున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. నాణ్యత లేకుండా వేసిన సీసీ రోడ్డు బిల్లులను నిలిపివేయాలని గ్రామ ప్రజలు అంటున్నారు.మండల పరిధిలోని



మోమిన్ కలాన్ గ్రామంలో సీసీ రోడ్డు వేసిన మూడు గంటల వ్యవధిలోనే రోడ్డుపై పగుళ్లు రావడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఎన్ఆర్ఈ జిస్ నిధులు పదిహేను లక్షల రూపాయలతో గ్రామంలో సీసీ రోడ్డు ప్రారంభించారు.ప్రారంభించిన మూడు గంటల తర్వాత రోడ్డుపై పగుళు నాసిరకంగా సీసీ రోడ్డు వేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని ఏఈ పర్యవేక్షణ లేనందువలనే కాంట్రాక్టర్లు నాసిరకంగా సీసీ రోడ్లు వేస్తున్న చూసి చూడనట్లు సంబంధిత అధికారులు వ్యవహరిస్తున్నారని వెంటనే నాసిరకంగా వేసిన సీసీ రోడ్ బిల్లులను ఆపాలని అధికారులు వెంటనే గ్రామాన్ని సందర్శించి పర్యవేక్షించాలని కోరారు.నిద్రమత్తులో అధికార యంత్రాంగం పనిచేస్తుందని గ్రామ ప్రజలు సంబంధిత అధికారుల పనితీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# సామాజిక సేవ చేయడమే తమ లక్ష్యం





- క్రీడలో యువత పోటీ పడాలి
- గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం
- కేబీ పౌండేషన్ చైర్మన్ , పీఏసిఎస్ డైరెక్టర్ భూమయ్య

జగదేవపూర్:జనవరి15(ప్రజాజ్యోతి)

సామాజిక సేవ చేయడమే తమ లక్ష్యమని, క్రీడల అభివృద్ధికి ప్రోత్సాహం ఉంటుందని కేబీ పౌండేషన్ చైర్మన్, పీఏసిఎస్ డైరెక్టర్ కామల్ల భూమయ్య పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో కేబీ పౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు, యువతకు క్రీడ పోటీలను మూడు రోజుల పాటు నిర్వహించారు. క్రీడలలో ప్రతిభ చాటిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. క్రికెట్ పోటీల్లో ప్రథమస్థానంలో నాగరాజు జట్టు, ద్వితీయ స్థానంలో వెంకట్ గౌడ్, వాలీబాల్ పోటీలో వంశీ రెడ్డి జట్టు, ద్వితీయ స్థానంలో గోపాల్ జట్టు ప్రతిభ చాటారు. కబడ్డీ పోటీలో అక్షయ్ జట్టు, ద్వితీయ స్థానంలో నాగరాజు జట్టు గెలుపొందారు. ముగ్గుల పోటీలో ప్రథమ స్థానంలో కల్పన, ద్వితీయ స్థానంలో మానస, తృతీయ స్థానంలో సుహాసిని గెలుపొందారు వీరందరికి నగదు బహుమతులు అందజేసినారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమంలో ప్రతిభ చాటిన అఖిల టింకు, శ్రీతా, యోగాలో శ్రీహర్షన్ కు ప్రతిభ చాటిన వారుకి నగదు బహుమతి అందించారు. ఈ సందర్భంగా యువత అన్ని రంగాల్లో పోటీపడాలని గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. సంక్రాంతి పండుగ అంటే సంస్కృతి సాంప్రదాయాలకు పుట్టినిల్లు అని వాటిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అన్నారు. పండుగ సందర్భంగా మూడు రోజులపాటు కేబీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు పోటీల నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి ఏటా క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని, క్రీడాకారుల ప్రోత్సాహానికి తమ వంతు నిరంతరం సహకారం ఉంటుందని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు వెళ్లాలని సూచించారు. గతంలో తిగుల్ గ్రామానికి క్రీడల్లో మంచి పేరు ప్రతిష్టలు ఉండేవని ప్రస్తుతం మళ్ళీ తిగుల్ గ్రామానికి క్రీడల్లో పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు. కేబీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామంలో సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. ఇప్పటికే పేదలకు ఆర్థిక సహాయం, అలాగే గ్రామంలో రెండు రూపాయలకే ఫిల్టర్ వాటర్ అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కోటయ్య, టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎల్లయ్య, ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు వెంకట్ గౌడ్, పీఈటి రాజారెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు రాజిరెడ్డి, టిపిటిఎఫ్ జిల్లా బాధ్యులు శంకర్, స్పోర్ట్స్ యూత్ క్లబ్ సభ్యులు తోపాటు గ్రామంలో అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# జుంటుపల్లి లో కబడ్డీ పోటీలు





యాలాల్ జనవరి 14 ప్రజా జ్యోతి

వికారాబాద్ జిల్లా యాలల మండలం జుంటుపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని యువకులు కబడ్డీ ఆట పోటీలను నిర్వహించారు చుట్టుపక్కల గ్రామాల రేలగడ్డ తాండ జుంటుపల్లి అక్కంపల్లి నుండి యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు ఉద్యమకారుడు శాంతితోపాటు ఆ గ్రామ యువకులు పాల్గొన్నారు.

# నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి టెంపుల్ దర్శనం చేసుకున్న

-మాజీ ఎమ్మెల్యే ఎం నారాయణరావు మహారాజ్



బషీరాబాద్ జనవరి 15 ప్రజాజ్యోతి

బషీరాబాద్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి టెంపుల్ ను మాజీ ఎమ్మెల్యే ఎం నారాయణరావు మహారాజ్ కుటుంబ సభ్యులు బుధవారం రోజు వచ్చి దర్శనం చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పవన్ ఠాకూర్, మాజీ ఎంపీటీసీ నరేష్ చౌహాన్, మాజీ వార్డ్ మెంబర్ సిద్ధార్థ, విశ్వనాథం, రాజన్న, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 26 నుండి రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్ల పథకాల ప్రారంభం





**– ప్రభుత్వ పథకాలను అమలుపరిచేందుకు అధికారులు బాధ్యతగా పనిచేయాలి**

**– అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్ ప్రతినిధి, జనవరి15(ప్రజా జ్యోతి):**

రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలుకు అధికారులు పూర్తి బాధ్యతగా పని చేయాలనీ, షెడ్యూల్ ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, గ్రామ సభల ద్వారా అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేయాలని తహసీల్దార్ లకు, అధికారులను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. బుధవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాలు నుండి తహసీల్దార్ లకు, అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల ముఖ్య ఉద్దేశాలు, విధి విధానాలు క్షేత్ర స్థాయి పరిశీలన, గ్రామ సభలు నిర్వహణ, లబ్ధిదారుల ఎంపిక తదితర విషయాలపై వివరించారు ఈ నెల 26( గణతంత్ర దినోత్సవ%శీ%)న ప్రభుత్వం పేదల కోసం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను ప్రారంభించబోతోందని, ఇందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ నాలుగు పథకాల అమలుపై జిల్లాలోని అన్ని గ్రామాల్లో క్షేత్ర స్థాయి పరిశీలన గ్రామ సభల నిర్వహణ, మున్సిపాలిటీల్లో వార్డు సభలు నిర్వహించేందుకు వెంటనే సన్నాహాలు చేసుకోవాలని మండల నోడల్ అధికారులను, ఆదేశించారు. గ్రామ స్థాయిలో టీమ్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెల 16 నుండి 20 వరకు క్షేత్ర స్థాయి పరిశీలన పూర్తి చేయాలని అన్నారు. క్షేత్ర స్థాయి పరిశీలనలో ప్రభుత్వ నిబంధనల ననుసరించి ఎంపిక చేసిన అర్హులైన ముసాయిదా జాబితా ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించనున్న గ్రామ, వార్డ్ సభలలో చదివి వినిపించి అర్హుల జాబితా తయారు చేయాలని ,గ్రామ సభలలో అభ్యంతరాలు ఉంటే స్వీకరించి 10 రోజుల్లోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ నెల 21 నుండి 25 వరకు డేటా ఎంట్రీ పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామసభలలో ఇందిరమ్మ కమిటీలను భాగస్వామం చేయాలని చెప్పారు. రైతు భరోసా: రైతు భరోసా సహాయం ఎకరాకు రూ.12 వేలు పెంచబడిందని, రెండు విడతలుగా 6000 రూ.లు చొప్పున డి.బి. టి పద్ధతి లో సాయం అందించటం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ యోగ్యం కాని భూములను రైతు భరోసా నుండి తొలగించాలని అన్నారు. ఇళ్లు లేదా కాలనీలుగా మారిన అన్ని రకాల భూములు,రియల్ ఎస్టేట్ లే అవుట్ లు, రోడ్లుగా మారిన భూములు, పరిశ్రమలకు, గోదాం లకు,మైనింగ్ కు వినియోగిస్తున్న భూములు, ప్రభుత్వం సేకరించిన అన్ని రకాల భూములు, రాళ్ళు, రప్పలు,గుట్టలతో ఉండి సాగుకు అనువుగా లేని భూములు వ్యవసాయ యోగ్యం కాని భూములుగా గుర్తించాలని అన్నారు. ఇందుకు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ,డి. టీ.సి.పి లే అవుట్ లు, పెండింగ్ లే అవుట్ లు పరిశీలించాలని అన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూములు గుర్తించేందుకు రెవెన్యూ ఇన్స్పెక్టర్, మండల వ్యవసాయ విస్తరణ అధికారి టీమ్ గా వ్యవహరిస్తారు. తహశీల్దార్,మండల వ్యవసాయ అధికారి బాధ్యత వహిస్తారని అన్నారు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా: ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబానికి రెండు విడతలుగా (ఒక్కో విడత రూపాయల 6000 చొప్పున) సంవత్సరానికి 12 వేలు ఇవ్వడం జరుగుతుందని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నమోదు చేసుకున్న భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలై ఉండి, ఉపాధి హామీ పథకం కింద 2023 -2024 సంవత్సరానికి కనీసం 20 రోజులైనా పనిచేసిన వారు ఈ పథకానికి అర్హులని కలెక్టర్ తెలిపారు. కొత్త రేషన్ కార్డులు: కుల గణన సర్వే ఆధారంగా తయారుచేసిన రేషన్ కార్డు లేని కుటుంబాల జాబితా క్షేత్రస్థాయి పరిశీలనకు మండల స్థాయిలో ఎంపీడీవోలు పట్టణ స్థాయిలో మున్సిపల్ కమిషనర్లు ప్రక్రియకు బాధ్యులని, ఆ తర్వాత జిల్లాస్థాయిలో కలెక్టర్ (రెవెన్యూ అదనపు కలెక్టర్), జిల్లా సివిల్ సప్లై అధికారి పర్యవేక్షకులుగా ఉంటారని తెలిపారు. ముసాయిదా జాబితాను గ్రామసభ వార్డు సభలో ప్రదర్శించి చర్చించిన తర్వాత ఆమోదిస్తారని, ఆమోదించిన లబ్ధిదారుల జాబితాను మండల , మున్సిపల్ స్థాయిలో ఇచ్చిన లాగిన్ లో నమోదు చేసి జిల్లా కలెక్టర్ కు పంపించాల్సి ఉంటుందన్నారు. ఆ జాబితా ను కలెక్టర్ పరిశీలించి సంతృప్తి చెందితే సీసీఎస్ లాగిన్ కు పంపుతారని, ఫైనల్ లిస్ట్ ప్రకారం సిసిఎస్ కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తారని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు: ప్రజాపాలన లో దరఖాస్తు చేసుకున్న వారిలో దారిద్ర్య రేఖకు దిగువన ఉండి, ఇంటి నిర్మాణ స్థలం కలిగి ఉన్నవారు, అద్దె నివాసంలో ఉండేవారు అర్హులని, ఆర్ సి సి, ఇటుక గోడలు లేకుండా రేకుల షెడ్డు, గుడిసెలు ఉన్నవారికి, యువ వితంతువులు, భూమిలేని వ్యవసాయ కార్మికులు, పారిశుద్ధ కార్మికులు, వికలాంగులకు ఈ పథకంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే అర్హులైన సొంత స్థలాలు లేని వాళ్ళకు కూడా ఇండ్లు కేటాయించబడతాయని అన్నారు. ధ్రువీకరణ ప్రక్రియ పూర్తి చేయాలనీ , ఈ నెల 16 నుండి 20 వరకు జాబితా ప్రదర్శన, ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభలలో చదివి ఆమోదం పొందాలని అన్నారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని,అర్హులైన లబ్ధిదారులను మాత్రమే ఎంపిక చేయాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయి పరిశీలనకు షెడ్యూల్ తయారు చేసుకొవాలని అన్నారు. క్షేత్ర స్థాయి పరిశీలన గ్రామ సభలు గురించి గ్రామాల్లో టాం ,టాం నిర్వహించాలని, విస్తృత ప్రచారం గావించాలని కలెక్టర్ సూచించారు. గ్రామ పంచాయతీ వారీగా ఎంత మందికి రుణ మాఫీ, గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకాలు అమలు అయ్యాయని పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులకు ఆదేశించారు. వసతి గృహ లు, స్కూల్స్ లో మెనూ ప్రకారము నాన్యత కల్గిన ఆహారాన్ని అందించాలని, ఆహారము లో నాన్యత పాటించని అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బ్రేక్ ఫాస్ట్ ఏర్పాటు చేయడంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా, మండలం వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించే విదంగా విద్యార్థులచే ఎలాంటి స్వాగత కార్యక్రమాలు నిర్వహించరాదనీ దానికి సంబంధించి ఉత్తర్వులు జారీ చేశామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉండే పాఠశాలలకు ఎవరొచ్చిన విద్యార్థులను దారికి ఇరువైపులా నిలబెట్టడం, చప్పట్లు కొట్టించడం, స్వాగతం పలికించడం, ఎలాంటి స్వాగత కార్యక్రమాలు నిర్వహించరాదనీ సంబంధిత అధికారులకు ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థ లు సుధీర్ , అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డి ఆర్ డి ఎ శ్రీనివాస్, విద్యాదికారి రేణుక దేవి, ఎస్సి,ఎస్టీ, బి సి, మైనార్టీ సంక్షేమ అధికారులు ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి పరామర్శ





**కొడంగల్ జనవరి 15 ప్రజా జ్యోతి న్యూస్ :**

దౌల్తాబాద్ మండలం గుండేపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ నాగప్ప తండ్రి వెంకటయ్య ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి బుధవారం పరామర్శించారు, వెంకటయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు, ఆయన కుటుంబాన్ని ఓదార్చి సానుభూతి వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కోట్ల మహిపాల్. మాజీ వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి. కొడంగల్ మండల బిఆర్ ఎస్ అధ్యక్షులు దామోదర్ రెడ్డి. బోంరాస్ పేట్ బిఆర్ ఎస్ మండల అధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి.కౌన్సిలర్ మదుసుదన్ యాదవ్. మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బీములు.మాజీ సర్పంచ్ మదుసుదన్ రెడ్డి. గ్రామ అధ్యక్షులు సాయిరెడ్డి.మాజీ ఎం పిటిసి నర్సప్ప.గ్రామలు యువ నాయకులు మహిపాల్.నర్సింహా.మెరుగు రవి.జగతి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలి

**– జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 15(ప్రజా జ్యోతి):**



జిల్లాలో అర్హత కలిగిన ఏ ఒక్కరిని కూడా మిస్ చేయకుండా, ప్రభుత్వ పథకాలను క్షేత్ర స్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం ఎంపీ డి ఓ లు, ఏం ఆర్ ఓ లకు టేలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా లో ప్రభుత్వ పథకాలకు సంబంధించి సర్క్యులర్ మెమో ప్రకారం ప్రణాళిక సిద్ధం చేయాలనీ, దానికి సంబంధించి ప్రొసీడింగ్స్ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. బుధవారం ఏం పి డి ఓ లు, ఏం ఆర్ ఓ లతో టెలీకాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ జిల్లాలో రైతు భరోసా, ఆత్మీయ రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులకు సంబంధించి ఏం పి డి ఓ, ఏం ఆర్ ఓ లు మున్సిపల్ కమీషనర్ లతో సమన్వయం చేసుకొని రేపటి లోగా లిస్ట్ ఆవుట్ చేయాలనీ, ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించి పూర్తి చేసిన లిస్ట్ ను సూపర్ చెక్కింగ్ పూర్తి చేయాలన్నారు. గ్రామ సభలు, వార్డ్ సభలకు బృందాలను ఏర్పాటు చేసి ప్రొసీడింగ్స్ ఇవ్వాలన్నారు. రుణ మాఫీ, గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకాల గురించి గ్రామం వారీగా, వార్డ్ వారీగా లిస్ట్ రెడీ చేయాలన్నారు. ఏం ఆర్ ఓ లు కమిటీ లు ఏర్పాటు చేసి పూర్తి చేసిన లిస్ట్ ను సూపర్ చెకింగ్ చేసి పూర్తి చేయాలనీ మండల అధికారులకు ఆదేశించారు.

# గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయాలి.

**- మండల ప్రత్యేక అధికారి. వినయ్ కుమార్**

జగదేవపూర్:జనవరి15(ప్రజాజ్యోతి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల మంజూరి, ఇందిరమ్మ ఇండ్ల సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించాలని జగదేవపూర్ మండలం ప్రత్యేక అధికారి వినయ్ కుమార్ ఎంపీడీవో బి యాదగిరి లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది, వ్యవసాయ శాఖ, రెవిన్యూ శాఖ అధికారులతో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 21 నుండి 24 వరకు గ్రామాలలో గ్రామ ప్రత్యేకాధికారుల సమక్షంలో గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. గ్రామ సభలో ప్రజలందరూ పాల్గొనేలా చూడాలని అన్నారు. ప్రభుత్వం త్వరలో అందించనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులజారీ, ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించి గ్రామస్థాయిలో పూర్తి విచారణ చేసి అర్హులైన వారిని ఎంపిక చేయాలని అన్నారు. రైతు భరోసా లబ్ధిదారులను ఎంపిక చేసేటప్పుడు లేఅవుట్లు, గోదాముల నిర్మాణం, గుట్టలు ఉన్నటువంటి స్థలాలను గుర్తించాలని అన్నారు. వ్యవసాయానికి సాగు యోగ్యమైనటువంటి భూములకు మాత్రమే ప్రభుత్వం రైతు భరోసా



అందిస్తుందని అన్నారు. గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించేందుకు వ్యవసాయ శాఖ రెవెన్యూ శాఖ, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామ సభలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణమోహన్ రావు, మండల పంచాయతీ అధికారి ఖాజా మొయినొద్దీన్, మండల వ్యవసాయ అధికారి యు. వసంతరావు, సూపరిండెంట్ ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, వ్యవసాయ విస్తరణ అధికారులు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి

**-క్రికెట్,వాలీబాల్ పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం...!**

**- సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్**



జగదేవపూర్ :జనవరి15(ప్రజాజ్యోతి)

యువత క్రీడల్లో రాణించాలని జగదేవపూర్ సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో స్థానిక గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్,వాలీబాల్ టోర్నమెంట్ ను గత ముడు రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు నేటి తో ముగింపు కార్యక్రమానికి స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొని ఫైనల్ మ్యాచ్‌లో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కో ఆప్షన్ ఎక్బల్. మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాగుల రాజు,మాజీ వార్డు సభ్యులు మహేష్,సత్యం,అలిమ్, గణేష్,కరుణాకర్, బాల్ నరసయ్య,యువకులు శ్రీను, కనకయ్య,భాస్కర్,బాబు, రాజు, భాస్కర్,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# శంభు దేవాలయం క్యాలెండర్ ఆవిష్కరణ



సిద్దిపేట, కొండపాక, జనవరి15 (ప్రజాజ్యోతి):

దుద్దెడ శంభు దేవుని క్యాలెండర్ ను బుధవారం ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర సేవాసమితి ట్రస్ట్ చైర్మన్ మంచాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. బ్రహ్మభట్ల శ్రీనాథ శర్మ సిద్ధాంతి రూపొందించిన పంచాంగం ఆధారంగా క్యాలెండర్ ను రూపొందించినట్లు వివరించారు. హైందవ సంస్కృతి సంప్రదాయాలతో కూడిన ఖచ్చితత్వం మేరకు క్యాలెండర్లో తిథి, నక్షత్రాలను పొందుపరిచినట్లు తెలిపారు. అలాగే ఈనెల 24, 25, 26 తేదీలలో జరగబోయే శంభు దేవుని వార్షిక బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు ముమ్మరం చేశామన్నారు. దాతల సహకారంతో ఈ ఏడాది ఉత్సవాలను అత్యంత కనుల పండువగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈనెల 26 ఆదివారం రోజు మహా అన్నదాన కార్యక్రమం చేపడతామన్నారు. అంతకుముందు నిర్వహించే పార్వతి దేవి స్వయంభువుని కళ్యాణ మహోత్సవానికి భక్తులు భారీగా తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి వడ్లకొండ శ్రీనివాస్, ట్రస్ట్ సభ్యులు పెద్ది కుమారస్వామి, మంచాల కృష్ణమూర్తి, అమిరిశెట్టి వెంకటేశం, నూనె కుమార్ యాదవ్, మంచాల చిన్న శ్రీనివాస్ , పబ్బోజు రాజయ్య, దేశాయిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



చిన్నకోదూర్, జనవరి 15 (ప్రజాజ్యోతి):

మండల పరిధి మాచాపూర్ గ్రామంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 2008 ,2009 బ్యాచ్ చదువుకున్న విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం వైభవంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలో జరుపుకొని ఒకరికి ఒకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. చిన్ననాటి తీపి గుర్తులు చేసుకున్నారు. సందర్భంగా పలు సంస్కృతిగా సేవా కార్యక్రమాలు అనంతరం అప్పటి ఉపాధ్యాయుల సత్కరించి జ్ఞాపకాలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ అంతంత మాత్రమే సదుపాయాలు ఉన్న నాటి రోజులలో చదువుకున్న విద్యార్థులు నేడు ఉన్నత స్థాయి ఉండడం తమకు గర్వకారణంగా ఉందన్నారు ఎన్నో ఏళ్లగా తర్వాత కూడా తమను గుర్తుంచుకొని సత్కరించడం మాకు ఎంతో సంతోషం కలిగిస్తుంది అన్నారు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయం చేశారు. పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి సీనియర్ నాయకులు చిట్టి గోపాల్ రెడ్డి మృతి

**-సంతాపం వ్యక్తం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్**



హుస్నాబాద్, జనవరి 15 (ప్రజా జ్యోతి):



పట్టణానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు చిట్టి గోపాల్ రెడ్డి గుండెపోటుతో మృతి చెందడంతో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సంతాపం వ్యక్తం చేశారు. విద్యావేత్తగా ఎంతో మంది పేద విద్యార్థులకు విద్యను అందించారని అంతేకాకుండా జర్నలిస్టుగా, రాజకీయ నాయకుడిగా ప్రజలకు నిస్వార్థమైన సేవలు అందించారని కొనియాడారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ మృతుడి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం

హుస్నాబాద్, జనవరి 15 (ప్రజా జ్యోతి):



అక్కన్నపేట మండలం అంతకపేట గ్రామంలో శివ భక్త మార్కండేయ చేనేత, పద్మశాలి సేవా సంఘం శ్రీరాముల శ్రీనివాస్ అధ్యక్షుల ఆధ్వర్యంలో చేనేత, పవర్ లూమ్ కార్మికుల సమగ్ర అభివృద్ధి కొరకు 168 కోట్ల నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు బట్టి విక్రమార్క, కొండ సురేఖ, తుమ్మల నాగేశ్వర రావు, పొన్నం ప్రభాకర్ ల చిత్రపటాలకు బుధవారం పాలాభిషేకం నిర్వహించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు కాశబోయిన రవి, కాంగ్రెస్ నాయకులు కొల్లా లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పద్మశాలి కులబాంధవులు రాజేశం, రాజు, శ్రీనివాస్, రాజేశం, చంద్రశేఖర్, రమేష్, చిరంజీవి, రామచంద్రం, సత్యనారాయణ, పద్మశాలి కుల బాంధవులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ పోటీలు



చేర్యాల ప్రజాజ్యోతి :
మండల కేంద్రంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి సంవత్సరం క్రికెట్ పోటీలు నిర్వహిస్తారు. ఈ పోటీలు గత మూడు రోజుల నుండి జరుగుతున్నాయి. ఈ టోర్నమెంట్లో రామ్ ఫణీంద్ర జట్టు విజయం సాధించారు. ఈ పోటీలలో భాగంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏ పండుగ జరిగిన హైదరాబా ద్ లో వేరే వేరే ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు తమ సొంత గ్రామాలకు రావడం జరుగుతుంది. అందరినీ ఒకచోటకు చేర్చి ఒకటిగా చేసి అందరికి పండగ వాతావరణాన్ని కల్పించాలని ఉద్దేశంతో నిర్వాహకులు ఈ క్రికెట్ పోటీలు నిర్వహించామని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో స్పోర్ట్స్ క్లబ్ ప్రెసిడెంట్ కోణం నర్సిహులు,మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి,పచ్చిమడ్ల శ్రీను, పోలజు విజయ్, కక్కెర్ల నరేష్,గోపిశెట్టి నవీన్,రావుల గణేష్,బురుగు రాజు, అన్వర్,పిల్లి ఆనంద్,క్రీడాకారులు పాల్గొన్నారు.

## 19న సిద్దిపేటకు రానున్న మందకృష్ణ మాదిగ




నంగునూర్ ప్రజాజ్యోతి :
జనవరి 19న సిద్దిపేటకు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ విచ్చేస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ తెలిపారు. నంగునూరు మండలం నర్మెట గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిద్దిపేటలో జరిగే మందకృష్ణ మాదిగ సమావేశానికి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి జన్మదిన వేడుకలు

సిద్దిపేట ప్రజాజ్యోతి :
బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో పుల్లూరు ఉమేష్ అధ్యక్షతన బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాజీ రాజ్యసభ సభ్యురాలు మాయావతి 69వ జన్మదిన వేడుకలను పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ దగ్గర ఘనంగా నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ పంగ బాబు లు మాట్లాడుతూ. మహాత్మ జ్యోతిరావు పూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకుపోవడం కోసం శ్రీ కన్షీరం స్థాపించిన బహుజన్ సమాజ్ పార్టీ లో స్థాపించిన అనాతి కాలంలోనే ఈ దేశంలో అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ కు మాయావతి ని నాలుగు సార్లు ముఖ్యమంత్రిని చేసిన ఘనత బిఎస్పి పార్టీ దే బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు మెజారిటీలు గా ఉన్న వీళ్ళకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా మహనీయులు చేసిన త్యాగాన్ని గుర్తుచేస్తూ రానున్న రోజుల్లో మాయావతి ని ప్రధాని చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పార్టీ కోసం కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట అసెంబ్లీ ఉపాధ్యక్షుడు కొండపలకల సంపత్, అసెంబ్లీ కోశాధికారి మహేష్, జిల్లా ఈసీ మెంబర్ కథా మహేష్ , నంగునూరు అధ్యక్షుడు ముంద్రాతి లింగం, సిద్దిపేట రూరల్ మండలం అధ్యక్షుడు కర్రె హరికిరణ్ , భాస్కర్, అజయ్, నాయకులు పాల్గొన్నారు

# పట్నం వారం సమీపిస్తున్న కానరాని మౌలిక సదుపాయాలు

-సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి



కొమురవెల్లి ప్రజాజ్యోతి:
ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయానికి తెలంగాణ రాష్ట్రం నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి వేలాది భక్తులు తరలివస్తుంటారు జాతర సమీపిస్తున్న దేవాలయ అధికారులు భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో చోద్యం చూస్తున్నారని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు ఈరోజు పార్టీ మండల కార్యదర్శి తాడూరు రవీందర్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ జనవరి 19న పట్నం వారం సందర్భంగా లక్షలాదిమంది భక్తులు కొమురవెల్లి దేవాలయానికి వస్తారు ఉండడానికి దేవాలయ పరిసర ప్రాంతాలతో పాటు రామ్ సాగర్ వైపున కురుమ సత్రం దాటి వెళ్తారు చేర్యాల వైపున గోశాల దాటి వెళ్తారు అయినా పూర్ వైపున ఎల్లమ్మ గుడి దాటి భక్తులు బోనాలు చేస్తుంటారు కానీ ఆలయ అధికారులు వీధిలైట్లు మరుగుదొడ్లు మంచినీటి సౌకర్యం కానీ అక్కడి వరకు కల్పించకుండా కొంత దూరం వరకు మాత్రమే ఏర్పాటు చేశారు దీనితో భక్తులు అనేక ఇబ్బందులు పడే అవకాశం ఉన్నది భక్తుల నుండి కానుకల రూపంలో దేవాలయానికి ఆదాయం వస్తున్న మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఆలయ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు సత్వరమే అలసత్వం వీడి భక్తులకు సరిపడా మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. నర్సింగరావు గెస్ట్ హౌస్ దగ్గర అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపు లీక్ కావడంతో మురుగునీరు రోడ్డుపై పోతున్న కనీసం పట్టించుకోవడంలేదని వెంటనే పూర్చాలని ఆయన డిమాండ్ చేశారు గతంలో బస్టాండ్ ప్రాంతంలో నీ ఓపెన్ ప్లేస్ లలో భక్తుల సౌకర్యార్థం ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేసేవారు కానీ ఇప్పుడు మాత్రం ఇ0తవరకు ఏర్పాటు చేయలేదు జాతర సందర్భంగా అయినాపూర్ నుండి చేర్యాలకు పోవడానికి కాలువ రోడ్ అన్ని గుంతలు పడి ప్రయాణికులకు ఇబ్బందిగా ఉంది అనేక ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నది వెంటనే ఆ రోడ్డుపై గుంతలలో మట్టి పోసి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆయన అన్నారు ఈ జాతరకు మాత్రం ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫలమైనారు అధికార పార్టీ నాయకులు జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్నట్లుగా ఏర్పాట్లు బాగా చేస్తున్నట్లుగా ఆర్భాటాలు చేస్తున్నారు ఆర్భాటాలు మాని దేవాలయ అభివృద్ధి పైన భక్తుల కు మౌలిక సదుపాయాలు ఏర్పాట్ల పైన దృష్టి పెట్టాలని ఆయన సూచించారు సమావేశంలో మండల కమిటీ సభ్యులు తేలు ఇస్తారి ఒల్లంపల్లి సాయిలు నీళ్ల బిక్షపతి బక్కిలి బాలకిషన్ నాయకులు సార్ల యాదయ్య తాడూరు భరత్ కర్రోళ్ల ఎల్లయ్య ఆరుట్ల రవీందర్ కానుగుల రాజు తాడూరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి




చేర్యాల ప్రజాజ్యోతి :
జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా మార్కెట్ చౌరస్తాలో చేర్యాల సీఐ శ్రీను, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ క్రిస్టఫర్, ఎస్ నిరేష్, ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి వాహనదారులకు ఆటో డ్రైవర్లకు వ్యాపారస్తులకు ఏరియా ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా చేర్యాల సీఐ శ్రీను, ఎంవిఐ క్రిస్టఫర్ మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని తెలిపారు. నాలుగు చక్రాల వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించి వాహనం నడపాలని సూచించారు. ప్రమాదం చిన్నదైనా పెద్దదైనా దాని పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని తెలిపారు. ఒక్క రోడ్డు ప్రమాదం కుటుంబాన్ని ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా, కృంగదీస్తుందన్నారు. ఇంట్లో ఇంటి యజమాని రోడ్డు ప్రమాదంలో జరగరానిది ఏదైనా జరిగితే ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడే అవకాశం ఉంటుందన్నారు. మానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని తెలిపారు, ఆటోలలో పరిమితికి మించి ప్రజలను ఎక్కించుకోవద్దని తెలిపారు. రాంగ్ రూట్లో వాహనాలు నడపవద్దని సూచించారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రయాణికులు వాహనదారులు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.

## ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువకులకు ఘన సత్కారం

సిద్దిపేట, కొండపాక, జనవరి15 ప్రజాజ్యోతి :



ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన కొండపాక మండలం బందారం గ్రామానికి చెందిన పలువురు యువకులను సంక్రాంతి పండుగ పురస్కరించుకుని బుధవారం బందారం ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వారికి జ్ఞాపకలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. గ్రామానికి చెందిన నిరుపేద యువకులు ఎంతో కష్టపడి ఇటీవల గ్రూప్ 4 ఉద్యోగాలకు ఎంపికైన చింతల నరేష్, చెప్యాల మహేష్ లను అభినందించారు. అదేవిధంగా గత సంవత్సరం ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగానికి ఎంపికైన జాల స్వామి, పోలీస్ కానిస్టేబుల్స్ గా ఎంపికైన స్వామి, చింటూ, ప్రశాంత్ లకు జ్ఞాపకలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. గ్రామంలోని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వీరిని ఆదర్శంగా తీసుకొని గ్రామ యువకులు ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధం కావాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు ర్యాగల దుర్గయ్య, బట్ట పరశురాములు, ఎస్ఐ భూపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు తిరుమలేష్, నర్సింలు, పోలీస్ కానిస్టేబుల్స్ నర్సింలు, రమేష్, రైల్వే ఉద్యోగి బాబు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాదాలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

తొగుట జనవరి15( ప్రజా జ్యోతి)



జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా తొగుట ప్రొబిషనర్ ఎస్ఐ అరుణ్, సిబ్బందితో కలిసి తొగుట బస్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలని సూచించారు. మద్యం సేవించి ఆటోలు నడపవద్దని సూచించారు. పరిమితికి మించి ఆటోలో ప్యాసింజర్ లో ఎక్కించుకోవద్దని సూచించారు. వాహనాలకు సంబంధించిన డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు.

# ఊరెళ్ళ ప్రీమియర్ లీగ్ విజేత చింతల్ బస్తి టీం



- వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించిన మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్

చేవెళ్ల జనవరి 15(ప్రజా జ్యోతి):

ఊరెళ్ళ ప్రీమియర్ లీగ్ విజేతగా చింతల్ బస్తి టీం నిలిచింది. చేవెళ్ల మండలం ఊరెళ్ళ గ్రామం మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ తన తండ్రి స్వర్గీయ కర్నె శ్రీశైలం జ్ఞాపకార్థం వాలీబాల్ టోర్నమెంట్ను నిర్వహించారు. టోర్నమెంట్ కు చేవెళ్ల సీఐ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. టోర్నమెంట్లో మొత్తం 9 జట్లు పాల్గొనగా విజేతగా



చింతల్ బస్తి టీం నిలిచింది. రన్నర్ గా అంబేద్కర్ టీం నిలిచింది. ఈ సందర్భంగా శివ ప్రసాద్ మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మర్పల్లి కృష్ణారెడ్డి, బిజెపి నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ జాంగిర్, దామరగిద్ద మాజీ సర్పంచ్ వెంకటేష్ గుప్తా, వార్త రిపోర్టర్ వెంకటేష్, విఠలయ్య, మాజీ వార్డు సభ్యులు వీరేశం, యాదయ్య, పరమేశ్వర్, యాదయ్య, వెంకటేష్, చింతల్ బస్తి టీం సభ్యులు వంశీ, రమేష్, ప్రవీణ్, షకీల్ నరేష్, బాలు, నరేష్ ప్రజాప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల అత్యుత్సాహం ఇబ్బందుల్లో ప్రజలు



మిరుదొడ్డి జనవరి15( ప్రజా జ్యోతి ):

పోలీసుల అతిత్సంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులకు గురయ్యారు. అక్బర్పేట భూంపల్లి మండలం విరారెడ్డిపల్లి గ్రామ శివారులో ఉన్న బండ మల్లన్న జాతర కు తరలివచ్చిన ప్రజలకు పోలీసులు పకడ్బంద్ గా బందోబస్తు నిర్వహించాల్సిన పోలీసులు అత్యుత్సాహంగా వ్యవహరిస్తున్నారు. మీరు ఎవరైతే మాకేంది మా ఇష్టం డ్యూటీ అయితే చాలు అని వల్గర్ గా మాటలు మాట్లాడుతూ పోలీసులు ప్రజలు తిరగబడిన వారిని పోలీసులు బెదిరింపులు గురి చేశారు. ప్రజలకు ఇబ్బంది కలవకుండా బందోబస్తు నిర్వహించాల్సిన పోలీసులు ప్రజలపై బూతులు మాట్లాడ సరి కాదని వారు అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తుగా బందోబస్తు నిర్వహించాల్సిన పోలీసులే దురుసుగా మాట్లాడుతూ ప్రజలపై వల్గర్ మాటలతో బిరుదులు కురిచేయడం జరగడంతో విరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బండ మల్లన్న జాతర కమిటీ సభ్యులను కూడా అదేవిధంగా బెదిరింపులకు గురిచేశారు. ఆలయ కమిటీ సభ్యులపై కూడా అదే విధంగా ఉంచడంతో పోలీసుల తీరుపై ఆలయ కమిటీ సభ్యులకు కూడా పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐడెంటి కార్డు ఉన్న ఆలయ కమిటీ సభ్యులను కూడా మాకేం అవసరం అని వారిపై అదేవిధంగా మాట్లాడారు. ఉన్నత అధికారులు వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

# యెన్కెపల్లి శివ సన్నిధిలో శబరి యాత్రకు ప్రయాణం



-భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మాలదారుల ఇరుముడి పూజ మహోత్సవం

-వీడ్కోలు పలికిన స్వాముల కుటుంబ సభ్యులు గ్రామస్తులు

మొయినాబాద్ జనవరి 15 (ప్రజా జ్యోతి)

అయ్యప్ప స్వామి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని యెన్కెపల్లి శివ సన్నిధినం అయ్యప్ప స్వామి సన్నిధానంలో అయ్యప్ప ఇరుముడి పూజ కార్యక్రమాన్ని, వీరభద్ర గురు స్వామి, కరములచే చేయడం జరిగింది. శ్రీశైలం గురుస్వామి ఇరుముడి కార్యక్రమం శబరి యాత్ర ప్రయాణం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యెన్కెపల్లి గ్రామ మాజీ సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి. శివ సన్నిధానం కృష్ణ గురు స్వామి, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కావాలి రమేష్ ముదిరాజ్. అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ.. శబరిమలై యాత్రకు వెళ్తుతున్న స్వాములు సురక్షితంగా తిరిగి రావాలని అన్నారు.ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని అందరిలో పెరగాలని అన్నారు. బుధవారం యెన్కెపల్లి శివ సన్నిధానంలో





అయ్యప్ప స్వామి సన్నిధానం నుంచి అయ్యప్ప దీక్ష పూర్తి చేసుకొని శబరిమలై యాత్రకు వెళ్లిన స్వాములకు గ్రామస్తులు స్వాముల తల్లిదండ్రులు వీడ్కోలు పలికారు. స్వాములు యాత్రను ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకుని రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో, మల్లారెడ్డి. వెంకట్ రెడ్డి. గోపాల్ రెడ్డి. కుమ్మరి శ్రీనివాస్. అనిమోని సురేష్ ముదిరాజ్. ఈదులకంటి రవి ముదిరాజ్ . మహేష్ కావలి శ్రీకాంత్. ఈదులకంటి నరేష్ ముదిరాజ్ .శివ సన్నిధానం స్వాములు గ్రామస్తులు తల్లిదండ్రులు బంధువులు తదితరులు పాల్గొన్నారు .

# అనాజీపూర్‌లో ఘనంగా సంక్రాంతి ఉత్సవాలు

- ఎడ్ల, బండ్లు, బోనాల ఊరేగింపులు

-రాయపోల్ మండలం అనాజీపూర్‌లో ముగ్గులు వేస్తున్న చిన్నారి

రాయపోల్, జనవరి 15 ప్రజా జ్యోతి :





సంక్రాంతి పండుగను రాయపోల్ మండలంలో ఘనంగా జరుపుకున్నారు. అనాజీపూర్ గ్రామంలో సంక్రాంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మంగళవారం గ్రామ శివారులో ఉన్న భయ్యన్న గుండ్ల వద్ద ఆలయాల చుట్టూ ఎడ్ల బండ్లు ఊరేగించి జాతర నిర్వహించారు. అలాగే వాకిళ్ళలో ముగ్గులు వేసి ఇంట్లో పాలను పొంగించారు. రాత్రి స్వామి వారికి పల్లకీ సేవ నిర్వహించారు. బుధవారం సాయంత్రం గ్రామ సమీపంలోని ఆలయాల చుట్టూ ఎడ్ల బండ్లు ఊరేగించారు. రాత్రి మహిళలు పెద్ద ఎత్తున బోనాల ఊరేగింపు నిర్వహించి ఆయా ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో గ్రామంలో రెండు రోజుల పాటు జరిగిన సంక్రాంతి ఉత్సవాలు ముగిశాయి. ఉత్సవాలను పురస్కరించుకుని వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న గ్రామస్థులు, బంధువుల రాకతో గ్రామం జనసంద్రంగా మారింది.

## ఉచిత కంటి వైద్య శిభిరము.. లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

కల్హే ర్. 15. జనవరి ట ప్రజా జ్యోతి

నారాయణఖేడ్ నియోజకవర్గం లోని అన్ని మండలాలకు చెందిన పేద బలహీన నాయి బ్రాహ్మణుల సోదరీ సోదరీమణులకు 18. శనివారం రోజున నారాయణఖేడ్ పట్టణములోని శ్రీ సాయిబాబా దేవాలయం ఆవరణంలో ప్రత్యేకంగా పేద బలహీన కుటుంబాల నాయీబ్రాహ్మణులకు మాత్రమే ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడమైనది. కంటి శిభిరము నారాయణఖేడ్ లైన్స్ క్లబ్ వారి సహకారంతో నాయీబ్రాహ్మణుల అధ్వర్యంలో ఏర్పాటు జరుగుచున్నాది. శిబిరంలో కంటి పరీక్షల ద్వారా అవసరమైన వారికి ఉచిత కంటి ఆపరేషన్ చేయబడును. నియోజకవర్గంలోని నాయీ బ్రాహ్మణ స్త్రీ,పురుషులు కంటి సమస్యలతో బాధ పడుతున్న వారందరూ ఉచిత శిభిరానికి ఉదయం 10-00 నుండి విచ్చేయగలరు. సదావకాశాన్ని నియోజకవర్గ%శీ%లోని నాయీబ్రాహ్మణ కుల సోదరులందరు వినియోగించుకోవాలని నియోజకవర్గ నాయీబ్రాహ్మణుల విజ్ఞప్తి చేయుచున్నారు వివరాల కొరకు దిగువ ఉన్న వాలంటీర్ సోదరులకు సంప్రదించగలరు 9440365907 నరేందర్, 9640451989 సత్యనారాయణ, 9908919380 సాయిలు కల్హేర్, 9666096355 సాయిలు గుంతచాప్టా, 9912495158 శంకర్,సిర్గాపూర్.

## క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయి



రాయపోల్/ దౌల్తాబాద్,జనవరి15 ప్రజా జ్యోతి:

క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయని కోనాపూర్ మాజీ ఉపసర్పంచ్ అందె రాజిరెడ్డి అన్నారు. మండలంలోని కోనాపూర్ లో సంక్రాంతి పండగ సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నీని ఆయన ప్రారంభించారు. టోర్నీలో గెలుపొందిన విజేతలకు ఐదువేల నగదు బహుమతి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా పోటీలు సమైక్యతను పెంపొందిస్తాయని ఆటల్లో గెలుపోటములు సహజమన్నారు. ప్రతి సంవత్సరం గ్రామంలో యువకులను ప్రోత్సహించేందుకు క్రీడా పోటీలు నిర్వహిస్తానని తెలిపారు. అనంతరం గ్రామ యువకులు ఆయనను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చాలి

- మండల ప్రత్యేక అధికారి సంధ్యారాణి
- ఎంపీడీవో నరేందర్ రెడ్డి
- సంక్షేమ పథకాలపై అవగాహన సమావేశం




యాచారం, జనవరి 15 (ప్రజాజ్యోతి):



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను గ్రామాల్లోని అధికారులు ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని మండల ప్రత్యేక అధికారి సంధ్యారాణి అధికారులకు సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలపై అధికారులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో మండల ప్రత్యేక అధికారి ఇతర అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో అర్హులైన వారిని ఎంపిక చేయడం కోసమై అవగాహన కల్పించారు. ఈ నెల 26 నుండి గ్రామాల్లో లబ్దిదారుల ఎంపిక జరగనుందని అన్నారు. ప్రభుత్వ నిబంధనలను అనుసరించి లబ్దిదారులను ఎంపిక చేయాలని ఎంపికలో పారదర్శకత వహించాలన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలన్న ప్రభుత్వ ఆలోచన మేరకు అధికారులు పనిచేయాలని సూచించారు. సమావేశంలో తహసిల్దార్ అయ్యప్ప, ఎంఎఓ రఘునాథ్ రెడ్డి, ఏపీఓ లింగయ్య, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## దేశ రాజధాని ఢిల్లీ లో కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న

-ఎం.పీ. సురేష్ శెట్కార్.

కల్హేర్.15. జనవరి. ట ప్రజా జ్యోతి.

దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ నూతన కేంద్ర కార్యాలయం ప్రారంభ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ విధిగా పాల్గొన్నారు. కార్యాలయానికి కీర్తిశేషులు శ్రీమతి ఇందిరా భవన్ గా పేరు పెట్టారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది ముందుకు వెళుతుందని తెలిపారు భిన్నత్వంలో ఏకత్వంగా ఉన్న మన దేశం అగ్ర రాజ్యాలలో అగ్రగామిగా ఉంచే సత్తా కేవలం కాంగ్రెస్ పార్టీకే ఉందని. వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని స్పష్టం చేశారు. ప్రజలకు అనుకూలంగా ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజలకు సేవ చేయడమే కాంగ్రెస్ పార్టీ ముఖ్య కర్తవ్యం అని తెలిపారు




## ఓపిక లేకపోతే ప్రైవేటుకు వెళ్ళు. !

-ఇది ప్రభుత్వ దవాఖాన ఇక్కడ ఇలాగే ఉంటది..!

-నేను ఒంటిగంటకు వస్తా.. అడగడానికి మీరెవరు..?

-రోగులపై తిరుగుబడుతున్న ఫార్మాసిస్ట్.

కుత్బుల్లాపూర్ జనవరి 15(ప్రజా జ్యోతి )

పేద ప్రజల ఆరోగ్యాలను కాపాడేందుకు ఏర్పాటుచేసిన ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో రోగులపై దురుసుగా ప్రవర్తిస్తున్న సంఘటన వెలుగులోకి వస్తుంది. గాజులరామారం పట్టణ ప్రాథమిక కేంద్రంలో ఫార్మాసిస్టుగా పనిచేస్తున్న యాస్మిన్ అనే ఆమె రోగాలతో ఆసుపత్రికి వస్తున్న రోగులపై దురుసుగా ప్రవర్తిస్తుందని ఆరోపణలు తినిపిస్తున్నాయి. ప్రతిరోజు మధ్యాహ్నం తర్వాతే విధులకు వచ్చే ఆమె అప్పటివరకు మందులు, ఇతర అవసరాల కోసం ఎదురుచూస్తున్న రోగులపై తక్కువ చేసి మాట్లాడుతుందని రోగులు తెలుపుతున్నారు. ఇదిలా ఉండగా ఓపిక లేకపోతే ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్ళండి అంటూ రోగులను భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు కొందరు రోగులు ఆరోపిస్తున్నారు. ప్రజల ప్రాణాలను కాపాడే వైద్య వృత్తిలో ఉంటూ , దేవుడు తర్వాత దేవుడిగా భావించే వైద్యులు ఇలా రోగులపై విచక్షణ కోల్పోయి బూతులు తిట్టడం ఎంతవరకు సమంజసమని ప్రజల మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్యాధికారులు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీలు నిర్వహించి పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేలా రోగులను గౌరవించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## ఆకట్టుకున్న సంక్రాంతి ముగ్గుల పోటీలు

-మన ఊరు మన బడి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

యాచారం, జనవరి 15 (ప్రజాజ్యోతి):

మన ఊరు మన బడి ఆధ్వర్యంలో గత నాలుగు ఏళ్లుగా మహిళలకు నిర్వహిస్తున్న సంక్రాంతి ముగ్గుల పోటీలను ఈ ఏడాది నిర్వహించారు. మాజీ సర్పంచ్ లిక్కి సరిత పాండురంగారెడ్డి సహకారంతో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో 30 మహిళా జట్లు పాల్గొని ఆకట్టుకునేలా ముగ్గుల్ని అద్భుతంగా ప్రదర్శించారు. మాజీ సర్పంచ్ సరిత పాండురంగారెడ్డి, మన ఊరు మన బడి వ్యవస్థాపకులు ఎండి సాబేర్ ఒక్కో మహిళా జట్టుకు రూ. 500ల నగదుతోపాటు విజేతలైన వారికి బహుమతులు, షీల్డ్ లు బహుకరించారు. అనంతరం పాండురంగారెడ్డి మాట్లాడారు. మహిళల్ని ఏకతాటిపైకి తెచ్చేలా ముగ్గుల పోటీల నిర్వహణ అభినందనీయం అన్నారు. భవిష్యత్ లో జరిగే ప్రతి కార్యక్రమానికి సహాకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమానికి 25 వేలు ఆర్థిక సహాకారం అందించిన లిక్కి సరిత పాండు రంగారెడ్డికి సాబేర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జగన్, జహంగీర్, ఇబ్రాహీం, జావిద్, లత, లక్ష్మణ్, శ్రీను, బుచ్చిరెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.




## సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు

-ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించిన సోమనాద్రి సతీమణి డా,హరిత

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 15:



ముగ్గుల పోటీల సంబరాలు అంబరాన్నంటే విధంగా నిర్వహించిన ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సోమనాద్రి పోతురాజు సతీమణి డా. హరిత అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలంలోని జింకలపల్లి గ్రామంలో మరియు కొండపేట గ్రామంలో లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణోత్సవంలో నందు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలోని మహిళలు వేసిన ముగ్గుల పోటీలో పాల్గొని వారికి చక్కటి ప్రోత్సాహం అందించారు. అదే విధంగా పోటీల్లో గెలుపొందిన వారికి వివిధ రకాల వస్తువులు బహుమతుల రూపంలో ఇవ్వడం జరిగింది.డా, హరిత మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం సంక్రాంతి పర్వదినాన్ని కనుల పండుగగా జరుపుకోవాలని,కులమత భేదాలు లేకుండా సంతోషంగాఉండాలని,ధాన్యరాశులు పుష్కలంగా పండి రైతుల ఇండ్లలోసుఖసంతోషాలతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో సోమనాద్రి పోతురాజు గారు,డా, హరిత,మరియు ఐటిక్యాల మాజీ జడ్పీటీసీ లాలిత,గ్రామస్థులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.



# శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి ముస్తాబైన నూతన మండపం





నాగర్ కర్నూల్ జనవరి 15 (ప్రజాజ్యోతి ప్రతినిధి)

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామ సమీపంలో శ్రీశైలం ఉత్తర ద్వారకంగా భాసిలుతున్న శ్రీ ఉమామహేశ్వర బ్రహ్మోత్సవాలు 15వ తేదీ నుండి 22వ తేదీ వరకు జరుగుతున్న నేపథ్యంలో ఉమామహేశ్వర క్షేత్రంలో అన్ని ఏర్పార్లను పూర్తి చేశామని బుధవారం ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా 16వ తేదీ తెల్లవారుజామున భోగ మహేశ్వరం వద్ద జరిగే శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి నూతన మండపాన్ని ఏర్పాటు చేశామని ఆలయ చైర్మన్ మాధవరెడ్డి ,ఈవో శ్రీనివాసరావు పేర్కొన్నారు. అదేవిధంగా అచ్చంపేట పట్టణంలో భ్రమరాంబ ఆలయం నుండి ప్రభ గందోత్సవం సందర్భంగా పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అచ్చంపేట పట్టణ కేంద్రంలో పోలీసు బలగాలను ఏర్పాట్లు చేసామని డీఎస్పీ పేర్కొన్నారు.



# అర్హులైన వారినే సంక్షేమ పథకాలకు ఎంపిక చేయాలి

**-జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్**

నాగర్ కర్నూల్, జనవరి 15 ప్రజాజ్యోతి



అర్హులైన వారినే ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ బాధవత్ సంతోష్ అధికారులను ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులపై అదనపు కలెక్టర్లు కే.సీతారామ రావు,దేవసహాయంతో కలిసి బుధవారం సాయంత్రం కలెక్టరేట్ నుండి గూగుల్ మెట్ ద్వారా జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కోసం లబ్ధిదారులను ఎంపిక చేసే అర్హత ప్రమాణాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న పథకాల మార్గదర్శకాలు ప్రభుత్వ విధానాలను కలెక్టర్ ఎంపీడీవోలు,ఆర్డీవోలు,తహసిల్దార్లకు స్పష్టంగా వివరించారు. అర్హులైన రైతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతు భరోసా జాబితాలో చేర్చాలని ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అర్హులైన నిరుపేదలకు కేటాయించేలా జాబితా సిద్ధం చేయాలని రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇంఌ్లు,రేషన్ కార్డుల కోసం రబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ఈ నెల 16వ తేదీ నుంచి ఈనెల 20వ తేదీలోగా ప్రతి అధికారి క్షేత్రస్థాయిలో ఉండి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు.భూభారతి ధరణి పోర్టల్ నమోదు చేసుకున్న సాగు భూమి విస్తీర్ణం ఆధారంగా పట్టా సాగుకు యోగ్యం భూములను పరిగణించరాదని,ఇళ్ళు లేదా కాలనీరుగా మారిన అన్ని రకాల భూములు రియల్ ఎస్టేట్ లేఔట్ లో రోడ్లుగా మారిన భూములు, పరిశ్రమలకు వినియోగించే భూములు,గోడౌన్లను,మైనింగ్ ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న అన్ని రకాల భూములు,రాళ్లు,గుట్టలు లేని భూములు సాగు అనుకూలమైన భూములను సాగుకు యోగ్యం కానీ భూములుగా గుర్తించాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి భూమిలేని వ్యవసాయ కూలీలకు ఆత్మీయ భరోసా పథకానికి మహాత్మా గాంధీ జాతి ఉపాధి హామీ పథకంలో కిందమోదై పథకం కింద నమోదయి 2023-24 లో కనీసం 20 రోజులు పని చేసిన కూలీలు ఈ పథకానికి అర్హులవుతారని,గ్రామాల్లో గుర్తించిన లబ్ధిదారుల ముసాయిదా జాబితాను గ్రామసభలో చదివి ఆమోదం పొందాల్సి ఉంటుందని ఆహార భద్రత కార్డులు,రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితాను డోర్ టు డోర్ సర్వే ద్వారా క్రోడీకరించి పరిశీలనకు మండల స్థాయిలో మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి (ఎంపీడీవో) పట్టణ స్థాయిలో మున్సిపల్ కమిషనర్లు బాధ్యత వహిస్తారని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో లక్ష యాభై వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల్లో రెండు లక్షల రూపాయలు సంవత్సరానికి ఆదాయం కలిగిన వారు మాత్రమే రేషన్ కార్డు పొందేందుకు అర్హులు అవుతారని, మార్గదర్శకాలను అనుసరిస్తూ లబ్ధిదారుల ఎంపిక జరగాలని కలెక్టర్ ఆదేశించారు.గూగుల్ మీట్లో అన్ని శాఖల జిల్లా,మండల,గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# కోడిపందెం స్థావరాలు పై పోలీసులు ధాడి

నాగర్ కర్నూల్,జనవరి 15 ప్రజా జ్యోతి

కోడి పందెం స్థావరాలు పై పోలీసులు దాడులు నిర్వహించారు.నాగర్ కర్నూల్ మండలం పరిధిలోని పెద్ద ముద్దునూరు గ్రామ శివారులో సంక్రాంతి సందర్భంగా కోళ్ల పందాలు ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 4 పందెం కోళ్ళు,5 ద్విచక్ర వాహనాలు,17,850 రూపాయల నగదును పోలీసులు స్వాధీనం చేసుకొని 9 మంది పందెం రాయుళ్లను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు పోలీస్ అధికారులు తెలిపారు.



# ఫ్రెండ్స్ సేవా సంఘం ఆధ్వర్యంలో రోగులకు దుప్పట్ల పంపిణీ



నాగర్ కర్నూల్, జనవరి 15 ప్రజాజ్యోతి

నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలోని నాగనూలు గ్రామానికి చెందిన ఫ్రెండ్స్ సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని బుధవారం రోగులకు పండ్లు పంపిణీ చేశారు.సామాజిక సేవలో భాగంగా ఫ్రెండ్స్ సేవా సంఘాన్ని ఏర్పాటు చేసి వివిధ కార్యక్రమాలలో నిర్వహిస్తున్నట్లు సంఘం నాయకులు చంద్రకంటి మహేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఘు, ఆర్ ఎం ఓ ప్రశాంత్,రామచంద్రయ్యలతో, ఫ్రెండ్స్ సేవా సంఘం సభ్యులు రాజు,శేఖర్, సౌజన్య,రాజేందర్, సురేష్, కరుణాకర్ రెడ్డి,గడ్డం సాయి,శంకర్,చందు, మధుబాలు తదితరులు పాల్గొన్నారు.నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలోని నాగనూలు గ్రామానికి చెందిన ఫ్రెండ్స్ సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని బుధవారం రోగులకు పండ్లు పంపిణీ చేశారు.సామాజిక సేవలో భాగంగా ఫ్రెండ్స్ సేవా సంఘాన్ని ఏర్పాటు చేసి వివిధ కార్యక్రమాలలో నిర్వహిస్తున్నట్లు సంఘం నాయకులు చంద్రకంటి మహేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఘు, ఆర్ ఎం ఓ ప్రశాంత్,రామచంద్రయ్యలతో, ఫ్రెండ్స్ సేవా సంఘం సభ్యులు రాజు,శేఖర్, సౌజన్య,రాజేందర్, సురేష్, కరుణాకర్ రెడ్డి,గడ్డం సాయి,శంకర్,చందు, మధుబాలు తదితరులు పాల్గొన్నారు.

# టిపిఎల్ లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసిన బిఆర్ఎస్ నాయకులు



గద్వాల (ప్రజా జ్యోతి) జనవరి 15:

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలము తాటికుంట గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా తాటికుంట ప్రీమియర్ లీగ్ సీజన్ 7 టిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ నాలుగు రోజుల క్రితం మొదలయి ఈ బుధవారం పూర్తి కావడంతో ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ స్పోర్ట్స్ అధారిటీ చైర్మన్ డాక్టర్ అంజనేయ గౌడ్,గద్వాల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బాసు హనుమంతు నాయుడు పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.సంక్రాంతి పండగ సందర్భంగా పెద్ద మధు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి తాటికుంట ప్రీమియర్ లీగ్ సీజన్ 7 క్రికెట్ టోర్నమెంటు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు బహుమతి దాతలు మొదటి బహుమతి మాజీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ రెండవ బహుమతి యువనేత డీలర్ ఓబులేష్ గెలుపొందిన వారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద మధు, మాజీ ఉపసర్పంచ్ వీరేష్, గుర్రం బదేసాబ్, వెంకటన్న,కుమ్మరి శీను, ఓబులేష్,యువ నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వాలీబాల్ విజేతలకు బహుమతులు ప్రదానం



అల్లాదుర్గం జనవరి 15 (ప్రజాజ్యోతి)

మండలంలోని బహిరన్ దిబ్బలో బుధవారం నిర్వహించిన వాలి బాల్ క్రీడలో పలుగ్రామాల క్రీడాజట్లు పాల్గొన్నాయి . అల్లాదుర్గం ఎస్సై ప్రవీణ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వాలీబాల్ క్రీడను ప్రారంభించారు. ఉత్కంఠగా కొనసాగిన ఈ ఆటలో మొదటి స్థానంలో బహిరన్ దిబ్బ జట్టునిలిచింది. రెండవస్థానంలో రేగోడు మండలం లోని ఆర్ ఇటిక్యాల జట్టు నిలిచింది. విజయం సాధించిన ఇరుజట్లకు గ్రామపెద్దల సమక్షంలో క్రీడా నిర్వాహకులు బహుమతులను ప్రదానం చేశారు .ఈ సందర్భంగా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న గ్రామానికి చెందిన బోయిని జనార్ధన్ క్రీడాకారుల నుద్దేశించి మాట్లాడుతూ శారీరక దేహ దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో తోడ్పడుతాయని , అలాగే యువత చెడు వ్యసనాలకు అలవాటై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఆయన హితవు పలికారు.

## ఘనంగా సంక్రాంతి పండుగ ఉత్సవాలు



అల్లాదుర్గం జనవరి 15 (ప్రజాజ్యోతి)

అల్లాదుర్గం.. మండలంలోని వివిధ గ్రామాల్లో సంక్రాంతి పండుగ ఉత్సవాలు ప్రజలు మూడు రోజులపాటు ఆనంద ఉత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. పండుగ పురస్కరించుకొని కొత్త బట్టలు ధరించి చిన్న పెద్ద తేడా లేకుండా గాలిపటాలు ఎగరవేసి పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు.

**సంక్రాంతి సందర్భంగా వాలీబాల్ పోటీలు**

మండల పరిధిలోని గడి పెద్దాపూర్ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామస్థాయి వాలీబాల్ నిర్వహించారు. ఈ పోటీలో పది టీంలు పాల్గొనగా విజేతలుగా నిలిచిన జట్లకు గ్రామ పెద్దలు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జోగినాథ్, విట్టల్ రెడ్డి, దుర్గారెడ్డి, కృష్ణ గౌడ్ రజనీకాంత్, సాయి కిరణ్, ప్రభాకర్ ,సత్యనారాయణ, సాయి ప్రసాద్. విట్టల్, సాయిలు కిష్టయ్య రవి నరసింహ రాజు తో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.కార్యక్రమంలో ,నాయకులు చెన్నప్ప, ప్రభు, మాట్లాడుతూ ఆటల్లో గెలుపు ఓటములు సహజమని అన్ని జట్ల క్రీడా కారులు అద్భుతమైన ఆటతీరును కనబరిచారని ,క్రీడాకారులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరప్ప, నరసప్ప, మధు, తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా సివికె టోర్నమెంట్ వాల్ పోస్టర్స్ విడుదల






-మొదటి బహుమతి ఐదు లక్షలు

-ఈనెల 24వ తేదీ నుంచి ప్రారంభం

నాగర్ కర్నూల్ జనవరి 15 (ప్రజాజ్యోతి ప్రతినిధి)



ఆల్ ఇండియా సి.వి.కె క్రికెట్ ఆమెన్ గోడ పత్రికలను మంగళవారం అచ్చంపేట కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణతో కలిసి అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి మాచార గ్రామం శ్రీమంతుడు ఏ జలంధర్ రెడ్డి గోడపత్రికలను విడుదల చేశారు. అనంతరం అనూష ప్రాజెక్ట్ లిమిటెడ్ వారి సౌజన్యంతో ఈ టోర్నమెంట్ కి స్పాన్సర్ 10 లక్షల రూపాయలు ప్రైజ్ మనీ ఇవ్వనున్నట్లు క్రీడా నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ జలంధర్ రెడ్డిలు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉన్న క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఇలాంటి ఆల్ ఇండియా క్రికెట్ టోర్నమెంట్స్ నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. వివిధ రాష్ట్రాల నుంచి పాల్గొంటున్న జట్లకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ గోడ పత్రికల విడుదల కార్యక్రమంలో మాచారాం గ్రామం రేనయ్య, మాజీ సర్పంచ్ పెద్దిరాజు మాచారం గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మావోయిస్టుల లేఖ కాదు బెదిరింపుల లేఖ





-జిల్లా ఎస్పీ జానకి

-మూడు రోజుల్లోనే కేసును ఛేదించిన పోలీసులు

జడ్చర్ల జనవరి 15 (ప్రజా జ్యోతి)

జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ప్రవర్తన బాగోలేదని,పద్ధతి మార్చుకోవాలని హెచ్చరిస్తూ రాసిన లేఖ ఫేక్ అని,అది స్థానికులు రాసిన బెదిరింపు లేఖ అని జిల్లా ఎస్పీ జానకి తెలిపారు.ఈ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పోలీస్ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.రంగారెడ్డిగూడ గ్రామానికి చెందిన షేక్ రఫీక్,కమ్మరి భగవంతు,అదే గ్రామానికి చెంది షాద్ నగర్ లో నివాసం ఉంటున్న ఆర్ఎంపి డాక్టర్ మహ్మద్ షా అలి,షేక్ తవ్ ఫిక్ లు కలిసి షాద్ నగర్ లోని ఒక ప్రింటింగ్ ప్రెస్ లో భారత కమ్యూనిస్ట్ పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ పేరు ఒక లెటర్ ప్యాడ్ ను ప్రింట్ చేయించి బెదిరింపు లేఖను రాసి రంగారెడ్డిగూడ లోని చిత్తనూరి రవి కుమార్ ఇంటి గోడ పై ప్రజలకు కనిపించే విధంగా షేక్ తవ్ ఫిక్ అతికించారని ఆమె వివరించారు.ఎన్నికలకు ముందు ఏ1 గా ఉన్న షేక్ రఫీక్ గతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ,ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెంబడి ఉండేవాడని, అనిరుధ్ రెడ్డి ఎమ్మెల్యే గా గెలిచాక తనకు ఎలాంటి ఆర్థిక లాభం లేదని భావించి,బీఆర్ఎస్ పార్టీ లో చేరి ఎమ్మెల్యే పై కోపం పెంచుకొన్నాడని తెలిపారు.ఆయన పరువు ప్రతిష్టలకు భంగం కలిగించాలనే ఉద్దేశ్యంతో మిగతా ముగ్గురిని కలుపుకొని ఈ పన్నాగం పన్నినట్లు ఆమె తెలిపారు.ఇట్టి విషయాన్ని షేక్ రఫీక్ పై అనుమానం వ్యక్తం చేసి పోలీస్ స్టేషన్ లో విచారించగా,తాను చేసిన నేరాన్ని ఒప్పుకున్నట్లు ఆమె తెలిపారు.జిల్లా ఎస్పీ జానకి నేతృత్వంలో డిఎస్పీ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో మూడు రోజుల్లోనే మహబూబ్ నగర్ పోలీసులు కేసును ఛేదించి మరోమారు తమ ప్రతిభను చాటుకున్నారు. డిఎస్పీ వెంకటేశ్వర్లు,జడ్చర్ల సీఐ నాగార్జున గౌడ్,కె.రవి తదితరులు పాల్గొన్నారు.



# రెవరెండ్ జిబి గార్డెన్ డే అండ్ నైట్ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా అల్లిపూర్ జట్టు




-బహుమతితో పాటు విజేత కప్పు అందించిన సీనియర్ సివిల్ జడ్జ్ సూరి కృష్ణ

జహీరాబాద్, జనవరి 15( ప్రజా జ్యోతి న్యూస్ )

పట్టణములోని రెవరెండ్ జిబి గార్డెన్ డే అండ్ నైట్ క్రికెట్ టోర్నమెంట్‌లో అల్లిపూర్ జట్టు విజేతగా నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లో అల్లిపూర్ జట్టు జహీరాబాద్ టౌన్ జట్టును ఓడించి విజయం సాధించింది. అల్లిపూర్ జట్టు టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసింది. 8 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 68 పరుగులు చేసింది. జహీరాబాద్ టౌన్ జట్టు ఈ లక్ష్యాన్ని ఛేదించే ప్రయత్నంలో 8 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 16 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. అల్లిపూర్ జట్టు విజయం సాధించి ?55,555 నగదు బహుమతితో పాటు విజేత కప్‌ను సివిల్ జడ్జి సూరి కృష్ణ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ టోర్నమెంట్‌లో అల్లిపూర్ జట్టు ఆటగాడు హ్యాపీ పాల్ తన అద్భుతమైన బ్యాటింగ్ మరియు బౌలింగ్ ప్రదర్శనతో మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డును పొందాడు. అతనికి ?3,333 నగదు మరియు ట్రోఫీని అందజేశారు. జహీరాబాద్ టౌన్ జట్టు రన్నర్ - అప్ గా నిలిచి ?33,333 నగదు బహుమతితో రన్నర్ ట్రోఫీని అంద జేశారు. నిర్వాహకులు ఇజ్రాయిల్ బాబి మాట్లాడుతూ... ఈ సందర్భంగా టోర్న మెంట్ నిర్వాహకులు ప్రతి సంవత్సరం ఈ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తామని ప్రకటించారు. వారు ఈ టోర్నమెంట్ యొక్క విజయవంతమైన నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికి



ధన్యవాదాలు తెలిపారు. సహకరించిన ప్రతి ఒక్కరికి మనఃపూర్వక కృతజ్ఞతలు. ఈ టోర్న మెంట్ అనేక మంది యువకులను ప్రోత్సహించి, క్రీడా స్ఫూర్తిని పెంపొందించ డానికి ఎంతగానో సహాయపడింది. రాబోయే సంవత్సరాలలో కూడా దీనిని కొనసాగిస్తాం అని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెడదిస్ట్ సెంటర్ చర్చ్ ఫాస్టరేట్ కమిటీ సభ్యులు మెడదిస్ట్ సెంటర్ చర్చ్ ఫాస్టరేట్ కమిటీ సభ్యులు వినయ్ కుమార్,రతన్ రాజ్ వినయ్ కుమార్, రాంచందర్ అమృత్, ప్రవీణ్ కుమార్, ఆనందం పాస్టర్, అశోక్, దేవదాస్, మోసెస్, నిరంజన్, ఏఈ ప్రవీణ్ కుమార్, వార్డన్ సామెల్, వరాలు టీచర్, ఆనంద్ టీచర్, ఇమ్మానియేల్ టీచర్, మాచునూర్ రవీందర్, పాస్టర్ సామెల్, పాస్టర్ జాన్సన్, క్రీడాకారులను ప్రోత్స హించారు. ఈ కార్యక్రమంలో నిర్వా హకులు ఇజ్రాయెల్ బాబీ,జోనా నరేష్, ప్రవీణ్ జోన్స్, నాతాన్, నవీన్ చింటూ, బాబీ, స్వరాజ్, కరుణ్ అల్లీపూర్, నిరంజన్, కే.నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భగలాముఖి శక్తిపీఠంలో ప్రత్యేక పూజలు

-హాజరైన ప్రముఖులు,అశేష జనవాహిని

-శక్తిపీఠం ఆవరణలో సీసీ రోడ్డు,యాగశాల నిర్మాణానికి భూమి పూజ

శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 15:

మెదక్ జిల్లాలోని శివ్వంపేట మండల కేంద్రంలోని అత్యంత శక్తివంతమైన శ్రీ భగలాముఖి అమ్మవారి శక్తి పీఠంలో సంక్రాంతి పర్వదిననా లో భాగంగా బుధవారం నాడు కనుమ పర్వదినాన్ని పురస్కరించుకొని శక్తి పీఠం ఉపాసకులు,వ్యవస్థాపకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో శ్రీ భగలాముఖి అమ్మవారికి ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ పూజల్లో భాగంగా హారతులు సమర్పించి భక్తులకు హారతులు ఇచ్చి అమ్మవారి అనుగ్రహం పొందారు . దర్శనానికి వచ్చిన ప్రముఖులు, భక్తులకు ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రత్యేక పూజలలో శక్తి పీఠం ట్రస్ట్ సభ్యులు,మాజీ జెడ్పిటిసి సభ్యులు పబ్బ మహేష్ గుప్త ,శక్తిపీఠం అడ్మినిస్ట్రేటర్ సూర్యకుమార్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్,సీనియర్ జర్నలిస్టు ఇసుగారి మల్లేష్,తదితరులు పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందడం జరిగింది. అనంతరం దాతల సహకారంతో శ్రీ భగలాముఖి అమ్మవారి దేవాలయం చుట్టూ



వెయ్యదలుచుకున్న సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. అదేవిధంగా భగలముకి శక్తి పీఠం ముందు యాగశాల నిర్మాణానికి కూడా భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్,ఉపసర్పంచ్ రాజీపేట పద్మా వెంకటేష్,నాయకులు బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్,వంజరి కొండలు,పోచ గౌడ్,పంబాల విటల్, దొడ్ల అశోక్,హరి శంకర్ గౌడ్,వంజరి శ్రావణ్,పంబాల సంతోష్,పత్రాల త్రినేష్,రాజీపేట కిషన్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలి

-దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి

రాయపోల్ జనవరి 15 ప్రజాజ్యోతి.



ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో జీవించాలని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా బుధవారం రాయపోల్ మండలం అనాజీపూర్ గ్రామంలో దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ జాఫర్ చెరుకు శ్రీనివాస్ రెడ్డిని సాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పండి గ్రామస్తులందరూ ఆర్థికంగా సుఖసంతోషాలతో, ఇలాంటి రోగాలు రాకుండా కలకాలం జీవించాలని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య, మండల అధ్యక్షులు తప్పెట సుధాకర్, మండల నాయకులు పాల రామ గౌడ్, కృష్ణారెడ్డి, యాసీన్, నరేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలి

-డిబిఎఫ్ రాష్ట్రకార్యదర్శి దాసరి ఏగొండ స్వామి



రాయపోల్ జనవరి 15 ప్రజాజ్యోతి

గుంట భూమి ఉన్న రైతులను రైతు కూలీలుగా గుర్తించకపోవడం అన్యాయమని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎకరంలోపు భూమి ఉన్న రైతులు తెలంగాణలో 24.57 లక్షల మంది ఉన్నారన్నారు. ఎకరం లోపు 5 గుంటలు 10 గుంటల వారికి రైతులుగా పరిగణిస్తూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు అనర్హులుగా పరిగణిస్తే దాదాపు 24 లక్షల కుటుంబాలకు అన్యాయం జరుగే అవకాశమున్నది కాబట్టి ఎకరం లోపు రైతులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపచేసి కోతలు లేకుండ రైతు కూలీలందరికీ 12వేలు ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ లో కనీసం 20 పనిదినాలు ఉండాలనే నిబంధన వలన చాలా మంది నష్టపోయా ప్రమాదమున్నదన్నారు. 60 సంవత్సరాలు నిండిన వారు ఉపాధి పనులకు వెళ్ళకూడదనే నిబంధన ఉన్నది కాబట్టి అటువంటి పెదలు ఉపాధి పనికి కాకుండా వ్యవసాయ కూలీకి వెలుతారు కాబట్టి అటువంటి వారికి అన్యాయం జరిగే పరిస్థితి ఉన్నది కాబట్టి దినిని సరిచేసి పెదలకు అందేవిధంగా చేయలన్నారు. గ్రామ సభలు ఏర్పాటు చేసి.. నియోజకవర్గంలో అత్యంత పెదలకు ఇళ్ల ఎంపికను వర్తించే విధంగా ఎంపిక పక్రియ కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న మల్లయ్య,నాగరజు,రాజు,దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతి సంబరాలు

-రిటైర్డ్ ఆర్మీ జవాన్ నీల చంద్రం



రాయపోల్ జనవరి 15 ప్రజా జ్యోతి

రాయపోల్ మండలంలోని అనాజీ పూర్ గ్రామంలోని సంక్రాంతి పండుగ సందర్భంగా బయనగుండ్ల స్వామి జాతర ప్రతి సంవత్సరం గ్రామంలోని నిర్వహిస్తారు బుధవారం అనాజిపూర్ గ్రామంలో ఎడ్ల బండ్లు ఊరేగింపు తో పాటు బోనాలను గ్రామదేవతలకు ప్రతి సంవత్సరం ఆనవాయితీగా చేయడం జరుగుతుందన్నారు ఈ సందర్భంగా రిటైర్డ్ ఆర్మీ జవాన్ ఆర్మీ చంద్రం మాట్లాడుతూ గ్రామంలో ప్రతి సంవత్సరం జరుగుతున్న పండగ సందర్భంగా బోనాలు చేయడం జరుగుతుందని గ్రామంలోని ప్రతి ఒక్కరు గ్రామ చావిడి వద్దకు వచ్చి ఎడ్ల పండ్లను ఊరేగింపు మరియు బోనాల ఊరేగింపు ను గ్రామ ప్రజలు చూసి ఆనందంగా ఉంటారు ఈ కార్యక్రమంలో బాలరాజు గౌడ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఉద్యోగుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**పరిగి, జనవరి 15 (ప్రజాజ్యోతి):**

సంక్రాంతి సంబరాలలో భాగంగా కాడ్లపూర్ గ్రామంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. ప్రభుత్వ ఉద్యోగుల సహకారంతో అలాగే గ్రామ పెద్దల సమక్షంలో జరిగిన ముగ్గుల పోటీని టీచర్ శ్రీనివాస్. కృష్ణ.రాజశేఖర్ శ్రీనివాస్ ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారిని ఎంపిక చేశారు. మొదటి బహుమతి పరిగి పల్లవి, రెండవ బహుమతి పరిగి రోజా, మూడో బహుమతి కావలి మౌనిక గెలుపొందడం జరిగింది పోటి నిర్వహించిన ప్రభుత్వ ఉద్యోగులు తెలిపారు. విద్యార్థులలో సృజనాత్మకను వెలికి తీయడానికి అలాగే వారికి సంప్రదాయం, మన సంస్కృతి చాటే విధంగా ప్రోత్సాహించడానికి ఈ ముగ్గుల పోటిని నిర్వహించామని అన్నారు.

## శ్రీ గోదదేవి అమ్మవారి స్న పన తిరుమంజనం౨ నోము మహోత్సవం



**కొడంగల్ జనారి 15 ప్రజాజ్యోతి న్యూస్**





వికారాబాద్ జిల్లా లోని పేదల తిరుపతిగా ప్రసిద్ధి చెందిన కొడంగల్ లోని శ్రీ మహా లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయం లో బుధవారం లిశ్రీ గోదాదేవి అమ్మవారికి స్నపన తిరుమంజనం ౨- నోము కార్యక్రమం నిర్వహించారు. శ్రీ గోదా దేవి అమ్మవారిని తిరుచ్చి పై వేంచేపు చేసి నాలుగు మాడ వీధులు గుండా తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. అనంతరం దేవాలయంలోని అభిషేక మండపంలో శ్రీ గోదా దేవి అమ్మవారికి విశేషంగా పాలు, పెరుగు, తేనె, పసుపు చందనం వంటి సుగంద్రవ్యాలు తో విశేషంగా అభిషేక కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కనుమ సందర్బంగా అమ్మవారి నోము కార్యక్రమం నిర్వహించారు. అనంతరము శ్రీ గోదా దేవి అమ్మవారిని ఆస్థాన మండపంలో వేంచేపు చేసి లిఊంజల్ సేవ, ఆస్థానం నిర్వహించారు అనంతరం భక్తులకి తీర్థ ప్రసాదాలు అందజేసారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, ఆలయ ఈవో , పురజనులు, భక్తజనులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాపాయ స్థితిలో ఉన్న పసి పాపకి రక్తదానం చేసిన యువశక్తి ఫౌండేషన్

**- ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఎక్కడ దొరకని అరుదుగా దొరికే ఎబి నెగటివ్**

**- అర్ధరాత్రి 12గం రక్తదానం చేసిన ఫౌండేషన్ మెంబెర్ డా. మహేష్**




**పరిగి, జనవరి 15 (ప్రజాజ్యోతి):**

ప్రాణాపాయ స్థితిలో ఉన్న చిన్న బాబు ప్రాణాన్ని రక్షించేందుకు యువశక్తి ఫౌండేషన్ సభ్యులు ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు మాట్లాడుతూ బాబు అనారోగ్య రీత్యా జిల్లా గవర్నమెంట్ హాస్పటల్ లో అడ్మిట్ చేశారు అని ఫౌండేషన్ నిర్వాహకులు కాగితాల మధు తెలిపారు. వికారాబాద్ జిల్లా పరిగి మండలానికి చెందిన వెంకటయ్య కుమారుడు పాలమూరు హాస్పటల్ లో అడ్మిట్ చేయడం జరిగిందని అనంతరం పరీక్షించిన వైద్యులు రక్తం అతి (2.8 ) గ్రామ్ తక్కువ ఉందని వెంటనే బి నెగటివ్ బ్లడ్ ఎక్కించాలి అని వైద్యులు చెప్పడంతో బ్లడ్ కోసం కోసం ఉమ్మడి పాలమూరు జిల్లా బ్లడ్ బ్యాంకులలో మొత్తం వెతికి దొరకక పోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనలో పడ్డారు. ఎవరు ముందుకు రాకపోవడంతో కనిపించిన వారందరిని అడగడంతో యువశక్తి ఫౌండేషన్ అండగా ఉంటుందనే విషయం స్థానికుల ద్వారా తెలుసుకున్న కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ ని ఆశ్రయించినట్లు ఫౌండేషన్ చైర్మన్ కాగితాల మధు తెలిపారు. మానవతా దృక్పధంతో సాటి పసిపాప ప్రాణాల్ని కాపాడాలని నిర్ణయించుకున్న మధు వెంటనే ఫౌండేషన్ మెంబెర్ డాక్టర్ మహేష్ బాబుతో రక్త దానం చేసి గర్భిణీ స్త్రీ కి అండగా నిలబడ్డారు. అదే విధంగా ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ఆదర్శంగా నిలవాలని యువతకు పిలుపునిచ్చారు. ఎంతోమంది గర్భిణీ స్రీలు, క్యాన్సర్, డయాలసిస్, డెంగ్యూ, రక రకాల ఆపరేషన్ కోసం రక్తం దొరకక సాటి మనిషిని ఆశ్రయిస్తారు. మీ యొక్క రక్తానమూనాలు తెలుసుకొని అవసరం అయినపుడు రక్తదానం చేసి సాటి మనిషి ప్రాణాలకు అండగా నిలవాలని యువతను కోరారు. కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, డాక్టర్ మహేష్, శివకుమార్ రామకృష్ణ,శ్రీకాంత్, యాదయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## చౌడాపూర్ మండల కేంద్రంలో క్రికెట్ టోర్నమెంట్లో గోల్డెన్ ఈగల్ టీం ఘనంగా విజయం

**-రెండవ స్థానంలో నిల్చిన రైజింగ్ ఈగల్స్**

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జనవరి 15 :**



వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గత 5 రోజుల నుండి నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ లో బుధవారం రోజు ఫైనల్ క్రికెట్ మ్యాచ్ లో గోల్డెన్ ఇగల్ నవీన్ టీం గెలుపు పొందడం జరిగింది.మొదటి బహుమతి నవీన్ టీం గెలుపుపోందాడం జరిగింది రెండవ బహుమతిగా రవి కుమార్ నిలిచారు.గెలిచినా వారికీ మొదటి బహుమతి దాతగా దాసు 12 వేలరూపాలు ఇవ్వడం జరిగింది.రెండవ బహుమతిగా ఉద్యోగస్తులు చంద్రకాంత్,అయూబ్,శ్రీను,నరేష్,భాస్కర్,ఇవ్వడం జరిగింది. గెలుపు పొందిన వారికి కప్స్ అందించిన కర్ణాకర్,ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పోటీలలో పాల్గొన్న 6 టీం క్రీడాకారులను అభినందించారు. గ్రామలలో నుంచి క్రీడాకారులు రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని,ఆదిశగా ప్రతి క్రీడాకారుడు కృషి చేయాలని కోరారు.ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ యూవత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడలతోపాటు చదువుల్లో ఉత్తమ ప్రతిభను చూపాలని అన్నారు.నేటి పోటీ ప్రపంచంలో ఏ రంగంలోనైనా రాణించాలంటే ఆ రంగంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు.ముఖ్యంగా రోజు గంట సమయం పాటు నేటితరం యువత శారీరక శ్రమ,క్రీడలకు కేటాయిస్తే సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు.గ్రామంలో గొప్పగా క్రీడల పోటీలో నిర్వహించడం సంతోషకరమని అన్నారు గెలుపు ఓటములను సహజంగా తీసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు అశోక్,బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీను,శ్రీనివాస్ రెడ్డి,కర్ణాకర్,దాసు,మాజీ ఉప సర్పంచ్ శివుడు,నీలియా నాయక్,ఉద్యోగస్తులు చంద్రకాంత్,అయూబ్,శ్రీను,నరేష్,భాస్కర్,జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు వెంకటేష్,శరత్,పత్రిక మిత్రుడు అశోక్,నసీర్,రామకృష్ణ మందిపాల్ మహేష్,రాజేష్,పాండు,గోపాల్,క్రీడాకారులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## రామాలయంలో వైభవంగా రంగనాథ స్వామి కళ్యాణోత్సవం







**నాగర్ కర్నూలు, జనవరి 15 ప్రజాజ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో గల సీతారామచంద్ర స్వామి దేవాలయంలో బుధవారం శాస్త్రోక్తంగా గోదా రంగనాథ స్వామి కళ్యాణం నిర్వహించినట్లు ప్రధాన అర్చకులు కందడై గురజారాజన్ అయ్యంగార్ తెలిపారు.యజ్ఞోపవీతం,జిలకర బెల్లం,కన్యాదానం,కళ్యాణోత్సవం,తలంబ్రాలు, మాల మార్పిడి,వడిబియ్యం నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ ఆశీర్వచనం తలంబ్రాలను పంపిణీ,అన్న ప్రసాద కమిటీ వారిచే భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

# సమాజంలో పత్రికా రంగానికి ప్రత్యేక గుర్తింపు





-అనూష ప్రాజెక్ట్ లిమిటెడ్ ఎండి ఏ జలంధర్ రెడ్డి
-ఘనంగా ప్రజా జ్యోతి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

నాగర్ కర్నూల్ జనవరి 15 (ప్రజాజ్యోతి ప్రతినిధి)

సమాజంలో పత్రిక రంగానికి ప్రత్యేక గుర్తింపు గౌరవం ఉంటుందని అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి ఏ జలంధర్ రెడ్డి పేర్కొన్నారు. నూతన క్యాలెండర్ను మంగళవారం మాచారం గ్రామంలో ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి సయ్యద్ షఫీ మాచారం గ్రామ నాయకులతో కలిసి ప్రజా జ్యోతి క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జలంధర్ రెడ్డి మాట్లాడుతూ పత్రికల ద్వారా ఎన్ని సమస్యలను వెలికి తీసి సమస్యలు పరిష్కరించే దిశగా విధులు నిర్వహించడం అభినందనీయమని ఏ జలంధర్ రెడ్డి కొనియాడారు. ఈ సమాజంలో పత్రిక రంగానికి స్వేచ్ఛతో పాటు సహకారాలు అందించినప్పుడే సమాజంలోని అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. మాచారం గ్రామంలో సంక్రాంతి వేడుకలు అమ్రాబాద్ మండలంలోని మాచారం గ్రామంలో సంక్రాంతి పండుగ నేపథ్యంలో మాచారం గ్రామంలో శ్రీరామాలయం వద్ద ముగ్గుల పోటీల సందర్భంగా గ్రామ మహిళలు యువకులు సంక్రాంతి చిహ్నంగా



ముగ్గుల తో పాటు రకరకాల ముగ్గులు వేసి చూపరులకు ఆకట్టుకున్నారు. ముగ్గుల పోటీలో విజేతలుగా నిలిచిన వారికి మొదటి బహుమతి 5000 రెండో బహుమతి 3000 మూడో బహుమతి 2000 తో పాటు కన్సలేషన్ బహుమతులు అందజేస్తున్నామని అనుష ప్రాజెక్ట్ లిమిటెడ్ ఎండి ఏ జలంధర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ ముగ్గుల పోటీ కార్యక్రమంలో మహిళలతో పాటు నాయకులు మాజీ సర్పంచ్ పెద్దిరాజు రే నయ్య, మల్లయ్య చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

# రైతు మహా ధర్నా ను విజయవంతం చేయండి

- హలో రైతు చలో షాబాద్
- చేవెళ్ల బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్

చేవెళ్ల జనవరి 15(ప్రజా జ్యోతి):

చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలంలో జనవరి 17 వ తేదీన జరిగే రైతు మహా ధర్నా ను విజయవంతం చేయాలని చేవెళ్ల బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ అన్నారు. బుధవారం ఆయన ప్రజా జ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని అన్నారు. ఎన్నికల వేళ రైతులకు 15 వేలు రూపాయలు రైతు భరోసా నిధులు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు 12 వేలు ఇస్తానని అనడం సిగ్గుచేటు అన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ కూడా పూర్తిస్థాయిలో కాలేదన్నారు. ఇలా రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం చెందిన అసమర్థ కాంగ్రెస్ పార్టీ పాలనపై



వ్యతిరేకంగా షాబాద్ లో రైతు మహా ధర్నాను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పాల్గొంటారన్నారు. రైతు మహా ధర్నా ను విజయవంతం చేయడానికి చేవెళ్ల మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ మాజీ సర్పంచులు గ్రామాల అధ్యక్షులు ఎంపీటీసీలు బిఆర్ఎస్ కార్యకర్తలు, వివిధ గ్రామాల రైతులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# తండ్రిని రోకలిబండతో కొట్టి చంపిన కొడుకు

శామీర్ పేట్, జనవరి 15,(ప్రజాజ్యోతి





రోకలి బండతో కొడుకు దాడి చేయగా తండ్రి మృతి చెందిన సంఘటన శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రం శామీర్ పేట్ పెద్దమ్మ కాలనీలో హనుమంతుతన కుటుంబ సభ్యులతో నివాసముంటున్నాడు. మంగళవారం తల్లి కూతుళ్లు చీర విషయంలో గొడవ పడుతుండగా చేపల అక్వేరియం తగిలి కింద పడింది. దీంతో నరసింహ మద్యం మత్తులో తల్లి పై దాడి చేస్తుండగా తండ్రి హనుమంతు (50 )అడ్డుకోపోయాడు. నరసింహ అడ్డు వచ్చిన తండ్రిని రోకలి బండతో కొట్టగా దెబ్బలకు తట్టుకోలేక పారిపోతుండగా పట్టుకొని ఇటుక రాయితో గట్టిగా మోదాడు. హనుమంతు తీవ్ర రక్తస్రావంతో కింద పడిపోయాడు. హనుమంతు కూతురు 108 వాహనానికి ఫోన్ చేయగా సంఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది హనుమంతును పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. తల్లి కూతుర్లు శామీర్ పేట పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

తండ్రిని హత్య చేసిన కొడుకు రిమాండ్....

మండల కేంద్రం శామీర్ పేట పెద్దమ్మ కాలనీలో నివాసముంటున్న హనుమంతును మద్యం మత్తులో తన కొడుకు నరసింహ(28) రోకలిబండతో మోదీ హత్య చేశాడు. నరసింహ డ్రైవర్ పని, కూలి పనులు చేస్తూ జీవిస్తున్నాడు. వచ్చిన డబ్బులతో నరసింహ నిత్యం మద్యం సేవించి మద్యం మత్తులో ఇంట్లో గొడవ పడేవాడు. దీంతో తన భార్య నరసింహను వదిలేసి వెళ్లిపోయింది. కాగా తండ్రిని హత్య చేసిన నరసింహపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు చేయగా శామీర్ పేట ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ ఆధ్వర్యంలో నర్సింహను అదుపులోకి తీసుకొని బుధవారం విచారణ చేసి రిమాండ్ కు తరలించారు. ఈ కేసును పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఈనెల 18న హజ్ శిక్షణా శిబిరం

-హజ్ సొసైటీ అధ్యక్షుడు షేక్ ఫరీద్ అహ్మద్

నాగర్ కర్నూల్, జనవరి 15 ప్రజాజ్యోతి



నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో ఈ నెల 18న రూబీ గార్డెన్లో హజ్ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు షేక్ ఫరీద్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్కర్నూల్ జిల్లాలోని హజ్ యాత్రికులు ఈ శిక్షణ శిబిరాన్ని వినియోగించుకోవాలని, నిష్ణాతులైన ఇస్లామిక్ ఆధ్యాత్మిక గురువులు కౌరంపేట్ మదరసా బాధ్యులు,జామ మస్జీద్ ఖతీబ్ తస్లీమ్ అన్సారి హజ్ యాత్రలో అవలంబించాల్సిన పద్ధతులను వివరిస్తారని, జిల్లాలో అచ్చంపేట,కల్వకుర్తి,కొల్లాపూర్, నాగర్ కర్నూల్ కు చెందిన ఎంపికైన హజ్ యాత్రికులు 18వ, తేది ఉదయం 10 గంటలకు శ్రీపురం రోడ్డులో గల రూబీ గార్డెన్ లో నిర్వహించే శిబిరానికి సకాలంలో చేరుకోవాలని తెలిపారు.

# సురంగల్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మృతి

మొయినాబాద్, జనవరి 15 (ప్రజా జ్యోతి) :





రోడ్డు ప్రమాదంలో ఓ ఆటో డ్రైవర్ మృతి చెందిన ఘటన మంగళవారం మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, ఫిర్యాదురాలు తెలిపిన మేరకు వివరాలు.. సురంగల్ గ్రామానికి చెందిన మర్ల ప్రవీణ్ కుమార్(పెంటయ్య )(41) వృత్తిరీత్యా ఆటోడ్రైవర్. మంగళవారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో ఆటో డ్రైవర్ మర్ల ప్రవీణ్ మొయినాబాద్ నుంచి సురంగల్ కు వెళ్తున్నాడు. కాగా మార్గమధ్యలో మెహబూబ్ కాలనీ దగ్గర ప్రమాదవశాత్తు తన ఆటో అదుపుతప్పి పడిపోవడంతో ప్రవీణ్ కు రక్త గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం నానల్ నగర్ ప్రీమియం ఆసుపత్రికి తీసుకువెళ్లారు. కాగా తీవ్ర రక్తస్రావం జరిగి తను అప్పటికే మరణించడం జరిగిందని వైద్యులు నిర్ధారించారు. మృతుని భార్య మర్ల లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నామని మొయినాబాద్ పోలీసులు తెలియజేశారు.

# రాయపోల్ మండలంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు.

రాయపోల్ జనవరి 15 ప్రజా జ్యోతి.



రాయపోల్ మండలంలోని సంక్రాంతి సంబరాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మహిళలు యువతలు వేగువ జామున లేచి ఇళ్ళ ముందు రంగురంగుల ముగ్గులు వేసి, ఆవు పేడతో గొబ్బెమ్మలు నవధాన్యాలు రేగుపల్లి పూలు పెట్టి పూజలు నిర్వహించారు. కొన్ని ప్రాంతాల్లో పిల్లలకు భోగిపళ్ల పోసి ఆశీర్వదించారు. ఆలయాల్లో చిన్న పెద్దలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు ఇంటింటా పిండి వంటలు చేశారు. మండలంలోని అనాజిపూర్ గ్రామ శివారులో ఉన్న బయ్యా అన్న గుండ్ల వద్ద ఆలయాల చుట్టూ ఎడ్లబండ్లు ఊరేగించి జాతర నిర్వహించారు. గ్రామంలోని దుర్గమ్మ దేవాలయం లో ప్రత్యేక పూజలు చేసి ఎడ్లబండ్లను ప్రత్యేకంగా పూలతో అలంకరించి ఊరేగించారు. అనంతరం స్వామివారికి పల్లకి సేవ నిర్వహించారు.

## తండ్రిని రోకలిబండతో కొట్టి చంపిన కొడుకు

శామీర్ పేట్, జనవరి 15,(ప్రజాజ్యోతి





రోకలి బండతో కొడుకు దాడి చేయగా తండ్రి మృతి చెందిన సంఘటన శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రం శామీర్ పేట్ పెద్దమ్మ కాలనీలో హనుమంతు తన కుటుంబ సభ్యులతో నివాసముంటున్నాడు. మంగళవారం తల్లి కూతుళ్ల చీర విషయంలో గొడవ పడుతుండగా చేపల అక్వేరియం తగిలి కింద పడింది. దీంతో నరసింహ మద్యం మత్తులో తల్లి పై దాడి చేస్తుండగా తండ్రి హనుమంతు (50 )అడ్డుకోపోయాడు. నరసింహ అడ్డు వచ్చిన తండ్రిని రోకలి బండతో కొట్టగా దెబ్బలకు తట్టుకోలేక పారిపోతుండగా పట్టుకొని ఇటుక రాయితో గట్టిగా మోదాడు. హనుమంతు తీవ్ర రక్తస్రావంతో కింద పడిపోయాడు. హనుమంతు కూతురు 108 వాహనానికి ఫోన్ చేయగా సంఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది హనుమంతును పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. తల్లి కూతుర్లు శామీర్ పేట పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

తండ్రిని హత్య చేసిన కొడుకు రిమాండ్....

మండల కేంద్రం శామీర్ పేట పెద్దమ్మ కాలనీలో నివాసముంటున్న హనుమంతును మద్యం మత్తులో తన కొడుకు నరసింహ(28) రోకలిబండతో మోదీ హత్య చేశాడు. నరసింహ డ్రైవర్ పని, కూలి పనులు చేస్తూ జీవిస్తున్నాడు. వచ్చిన డబ్బులతో నరసింహ నిత్యం మద్యం సేవించి మద్యం మత్తులో ఇంట్లో గొడవ పడేవాడు. దీంతో తన భార్య నరసింహను వదిలేసి వెళ్లిపోయింది. కాగా తండ్రిని హత్య చేసిన నరసింహపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు చేయగా శామీర్ పేట ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ ఆధ్వర్యంలో నర్సింహను అదుపులోకి తీసుకొని బుధవారం విచారణ చేసి రిమాండ్ కు తరలించారు. ఈ కేసును పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ సైనిక దినోత్సవం






-భారతదేశంలో పుట్టిన ప్రతి పౌరుడు దేశ రక్షణలో పాలుపంచుకోవాలి: రఘుప్రసన్న భట్

-వివేకానంద చౌరస్తాలో కొవ్వొత్తులతో అమరవీరులకు నివాళి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 15 (ప్రజా జ్యోతి):

బుధవారం భారత జాతీయ సైనిక దినోత్సవం సందర్భంగా నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలోని స్థానిక వివేకానంద చౌరస్తాలో 167 జాతీయ రహదారిపై అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మఖ్తల్ శాఖ ఆధ్వర్యంలో దేశ రక్షణలో అమరులైన వీర జవాన్లకు ఏబీవీపీ సభ్యులు విద్యార్థులు, వ్యాపారవేత్తలు కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీ సరస్వతి శిశు మందిర్ మఖ్తల్ పాఠశాల అధ్యక్షుడు కొడంగల్ రఘుప్రసన్న భట్ మాట్లాడుతూ 1947లో భారతదేశం స్వాతంత్రం పొందినప్పటికీ 1949 జనవరి 15న మన పక్క రాష్ట్ర మైనటువంటి కర్ణాటకకు చెందిన కరియప్పకు వివిధ దళాల అధిపతిగా బాధ్యత నియమించడం జరిగిందని ఆ సంతోషాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా జనవరి 15 భారత జాతీయ సైనిక దినోత్సవంగా జరుపుకుంటామని తెలియజేశారు. ఇంత చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కు అభినందిస్తున్నామని భారతదేశంలోని యువకులందరూ కూడా భారత సైనికుల పట్ల భారతదేశ పట్ల దేశభక్తి భావన కలిగి ఉండాలని తెలియజేశారు. భారత దేశ సంరక్షణ కోసం పాటుపడుతున్నటువంటి సైనికుల త్యాగాలు అమూల్యమైన అని వారికి వారి కుటుంబానికి దేశ పౌరులు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అగ్నివీర్ వ్యవస్థను సద్వినియోగం చేసుకుని యువకులు భారత ఆర్మీలో చేరి రక్షణలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి సభ్యులు వినయ్,సందీప్,అరవింద్, మఖ్తల్ పట్టణ ప్రముఖులు,విజయ్,జాని , టిపియూఎస్ రాకేష్,శివ,కుర్వయ,విష్ణు,ఆడెం శ్రీను, బజరంగ్ దళ్ రాహుల్,అక్షయ్, నరేందర్,తిరుపతి రామాంజనేయులు,మహేష్ ఉదయ్ యువత ఆర్మీ ట్రైనింగ్ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# మన్మర్రి గ్రామంలో ఎంపీఎల్ టోర్నమెంట్ సీజన్-1 క్రికెట్ టోర్నమెంట్ విజయవంతం







-సత్తాచాటిన యూత్ అవేంజర్ టీం

-రన్నర్ టీం ఎలైట్ ఎలెవన్ టీం

-టీ షర్ట్ ల దాత మధుకర్ రెడ్డి ప్రైస్ ల దాత అశోక్ గౌడ్

షాబాద్ జనవరి 15(ప్రజా జ్యోతి)

షాబాద్ మండలం మన్మర్రి గ్రామంలో ఎంపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతం విన్నర్ నిరంజన్ టీమ్ యూత్ అవెంజర్,రన్నర్ రాఘవేందర్ టీం ఎలైట్ ఎలెవన్ గా నిలిచాయి, ఫస్ట్ ప్రైజ్ మనీ శ్రీధర్ రెడ్డి 7000 నాగేష్ 3000, సెకండ్ ప్రైజ్ మనీ శ్రీధర్ రెడ్డి 4000 నాగేష్ 2000 రెండు టీంలకు ఇవ్వడం జరిగింది, బెస్ట్ ఫీల్డర్ లక్ష్మణ్, బెస్ట్ బ్యాట్స్మెన్ నవీన్ గౌడ్,బెస్ట్ బౌలర్ ప్రశాంత్ గౌడ్ ,మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ మెన్ఆఫ్ ది సిరీస్ జయ సూర్య అందుకున్నారు క్రికెట్ గ్రౌడ్ కి ఆర్గనైజర్ గా భాను ప్రకాష్, అంతారం రాంచేందర్ అండ్ టీం వ్యవహరించారు రాజేందర్ రెడ్డి,నవీన్ గౌడ్, రవి గౌడ్,మాధవ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మురళి గిరిబాబు,ప్రశాంత్ గౌడ్,అండ్ టీం ఎంపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ కి ముందుండి సహకరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మన్మర్రి గ్రామ వివిధ పార్టీల రాజకీయ నాయకులు,క్రికెట్ క్రీడాకారులు మన్మర్రి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు....

# పశ్చిమగోదావరి జిల్లాలో కోటి పందెం

- తాడేపల్లిగూడెంలో బరిలోకి దింపిన గుడివాడ ప్రభాకర్ రావు నెమలి పుంజు , రాతయ్య రసంగి పుంజు..

- రూ. కోటి 25లక్షలతో రెండు పుంజులను పందెంతో బరిలోకి దింపిన నిర్వాహకులు..

- రూ.కోటి పందాన్ని వీక్షించడానికి భారీగా తరలివచ్చిన పందెం రాయళ్లు..

-హోరా హోరిగా సాగిన బరిలో విజేతగా నిలిచి రూ.కోటి గెలుచుకున్న గుడివాడ ప్రభాకర్ (నెమలి పుంజు).

.పశ్చిమగోదావరి జిల్లాలో కోటి పందెం

- తాడేపల్లిగూడెంలో బరిలోకి దింపిన గుడివాడ ప్రభాకర్ రావు నెమలి పుంజు , రాతయ్య రసంగి పుంజు..

- రూ. కోటి 25లక్షలతో రెండు పుంజులను పందెంతో బరిలోకి దింపిన నిర్వాహకులు.. రూ.కోటి పందాన్ని వీక్షించడానికి భారీగా తరలివచ్చిన పందెం రాయళ్లు..

హోరా హోరిగా సాగిన బరిలో విజేతగా నిలిచి రూ.కోటి గెలుచుకున్న గుడివాడ ప్రభాకర్ (నెమలి పుంజు)..